ప్రజాశక్తి

శనివారం 17 మే 2025 | 8 పేజీలు



ఎన్‌టిఆర్



కృష్ణా



నగరంలో తిరంగా ర్యాలీ

పహల్గాంలో ఉగ్రదాడులు జరిగిన నేపథ్యంలో భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సింధూర్' విజయవంతం కావడాన్ని హర్షిస్తూ శుక్రవారం విజయవాడలో తిరంగా ర్యాలీ నిర్వహించారు. నగరంలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం నుండి ప్రారంభమైన ర్యాలీ పీవీపీ మాల్, వివంతా హోటల్ మీదుగా బెంజ్ సర్కిల్‌కు చేరింది. ర్యాలీ అగ్రభాగాన సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్, ఎంపి పురందేశ్వరి, పలువురు మంత్రులు, ఎంపిలు, ఎంఎల్‌ఎలు ఉన్నారు. యువతీ యువకులు, విద్యార్థులు, మాజీ సైనికులు, ప్రజలు జాతీయ జండాలను చేపట్టి ర్యాలీలో పాల్గొన్నారు. పాక్ సైనికుల చేతుల్లో మరణించిన మన రాష్ట్రానికి చెందిన సైనికుడు మురళీనాయక్‌కు నివాళులర్పించారు. ముందుగా స్టేడియం వద్ద దేశ సౌభ్రాతృత్వాన్ని, సార్వభౌమత్వాన్ని చాటేలా విద్యార్థులు దేశభక్తి గీతాలను ఆలపించారు. సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు.

వార్త మెయిన్‌లో

19న 'దేశ సమాఖ్య వ్యవస్థ - ఎదురవుతున్న సవాళ్ళు'పై స్మారకోపన్యాసం

● హాజరుకానున్న మాడభూషి శ్రీధర్

ప్రజాశక్తి - విజయవాడ : దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత, తొలి పార్లమెంటు ప్రతిపక్షనేత, స్వాతంత్ర సమరయోధుడు అమరజీవి పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి సందర్భంగా ఈనెల 19వ తేదీ సాయంత్రం 5.30 గంటలకు విజయవాడ గవర్నరుపేటలోని మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రం (ఎంబివికె) ఆడిటోరియంలో స్మారకోపన్యాసం ఏర్పాటు చేసినట్లు ఎంబివికె మేనేజ్‌మెంట్ కమిటీ ఒక ప్రకటనలో తెలిపింది. ఈ సందర్భంగా 'భారతదేశ ఫెడరల్ వ్యవస్థ – ఎదురవుతున్న సవాళ్ళు' అంశంపై సీనియర్ పాత్రికేయుడు, ప్రముఖ సుప్రీంకోర్టు న్యాయవాది, న్యాయశాస్త్ర ఆచార్యులు, కేంద్ర సమాచార శాఖ మాజీ కమిషనర్ ప్రొఫెసర్ మాడభూషి శ్రీధర్ స్మారకోపన్యాసం చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంబివికె ట్రస్టు చైర్మన్ పి.మధు, ట్రస్టు కార్యదర్శి వై.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొంటారని తెలిపారు.

వైసిపి సభ్యులకు గాలం?

● తిరువూరు నగర పంచాయతీ చైర్మన్ పదవిపై టిడిపి కన్ను ● తీవ్ర ప్రయత్నాల్లో ప్రజాప్రతినిధులు

● వైసిపి సభ్యుడు ప్రసాద్‌కు భంగపాటు తప్పదా ! ● 19న ఎన్నికకు రంగం సిద్ధం

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు నగర పంచాయతీని కైవసం చేసుకునేందుకు టిడిపి పావులు కదుపుతోంది. ఈ పంచాయతీలో మొత్తం 20 మంది కౌన్సిలర్లకుగాను వైసిపి 17 మంది ఉండగా, టిడిపికి ముగ్గురు మాత్రమే ఉన్నారు. అయినా ఎలాగైనా చైర్మన్ పదవిని కైవశం చేసుకోవాలనే ప్రయత్నాల్లో టిడిపి నేతలు ఉన్నారు. ఇందుకుగాను వైసిపి సభ్యులకు గాలం వేస్తున్నట్లు తెలిసింది. ఓ మహిళా కౌన్సిలర్‌ను టిడిపిలో చేర్చుకుని ఆమెకు చైర్‌పర్సన్ ఆఫర్ ఇస్తున్నట్లు తెలిసింది. అంతేగాక ఆమె భర్తను నియోజకవర్గానికి చెందిన ఓ ప్రజాప్రతినిధి తన కారులో విజయవాడలో ఉంటున్న జిల్లాలోని ప్రధాన ప్రజాప్రతినిధి వద్దకు శుక్రవారం తీసుకెళ్లినట్లు తెలిసింది. దీంతో ఈనెల 19న జరిగే తిరువూరు నగర పంచాయతీ చైర్మన్ ఎన్నిక విషయంలో రాజకీయాలు శరవేగంగా మారుతున్నట్లు తెలిసింది. మొత్తం 20 మంది కౌన్సిలర్లకుగాను వైసిపికి చెందిన 17 మందిలో చైర్‌పర్సన్‌గా జి.కస్తూరిబాయి నాలుగేళ్లపాటు కొనసాగారు. వైసిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ ఆదేశాలతో ఆమె ఇటీవల ఆ పదవికి రాజీనామా చేశారు. కౌన్సిల్ ప్రత్యేక సమావేశం నిర్వహించి ఆమె రాజీనామాను సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదిస్తూ తీర్మానించారు. ఈ తీర్మానాన్ని మున్సిపల్ అధికారులు కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశకు పంపారు. ఈ నేపథ్యంలో కొత్త చైర్మన్ ఎన్నికకు తిరువూరు ఆర్‌డిఒ మాధవిని ఎన్నికల నిర్వహణ అధికారిగా నియమిస్తూ ఎలక్షన్ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్నందున ఎలాగైనా తిరువూరు నగర పంచాయతీని దక్కించుకునేందుకు కొందరు వైసిపి సభ్యులకు టిడిపికి చెందిన ప్రజాప్రతినిధులు గాలం వేస్తున్నట్లు తెలిసింది. చైర్‌పర్సన్ అభ్యర్థికి పెద్దమొత్తంలోనూ, మిగిలిన వారిలో కొంతమంది సభ్యులు చిన్న మొత్తంలో ముట్టజెప్పేందుకు పావులు కదిపినట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో 19 నుండి తిరువూరు నగర పంచాయతీ పాలన టిడిపి ఆధీనంలోకి వస్తుందని ఆ పార్టీకి చెందిన శ్రేణులు ఉత్సాహంతో ఉన్నాయి.

ప్రసాద్‌కు భంగపాటు తప్పదా ?

2021 మార్చిలో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో తిరువూరు నగర పంచాయతీని వైసిపి కైవసం చేసుకుంది. చైర్మన్ పదవి ఎస్‌సి జనరల్‌కు కేటాయించడంతో అప్పటి వైసిపి ఎంఎల్‌ఎ కె.రక్షణ నిధి 15వ వార్డు కౌన్సిలర్ మోదుగు ప్రసాద్‌ను చైర్మన్ చేస్తానని హామీ ఇచ్చారు. కానీ మూడో వార్డు కౌన్సిలర్ జి.కస్తూరిబాయికి అధిష్టానం నుండి అనుమతి లభించిందని సభ్యులంతా ఆమెను ఎన్నుకున్నారు. అయితే మొదటి రెండు సంవత్సరాలు మాత్రమే ఆమె చైర్‌పర్సన్‌గా కొనసాగుతారని, ఆ తర్వాత ప్రసాదు చైర్మన్ అయ్యేలా ఒప్పందం జరిగిందని ఎమ్మెల్యే రక్షణ నిధి చెప్పారు. ఆ ప్రకారంగా ఆమె రాజీనామా చేయకుండా కొనసాగుతూ ఉండటంతో ఎమ్మెల్యే రక్షణ నిధి అధిష్టానం దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లారు. నాలుగేళ్ల ఆనంతరం ఆమెతో రాజీనామా చేయించి ప్రసాద్‌ను చైర్మన్ చేయాలని పలువురు వైసిపి కౌన్సిలర్లు ఆ పార్టీ నాయకులపై ఒత్తిడి తీసుకొచ్చారు. అయినా ఫలితం లేకపోవడంతో 17 మంది వైసిపి కౌన్సిలర్లు జగన్ వద్దకు వెళ్లి పంచాయితీ పెట్టారు. దీంతో జగన్... కస్తూరిభాయి రాజీనామా చేయాలని, ప్రసాద్‌ను చైర్మన్‌గా ఎన్నుకోవాలని చెప్పి పంపారు. అందరూ అక్కడ అలాగే చేస్తామని హామీ ఇచ్చారు. ఈ నేపథ్యంలో కస్తూరిభాయి రాజీనామా చేయడంతో తాను చైర్మన్ అవుతానని ఎంతో ఆశతో ఉన్న ప్రసాద్‌కు టిడిపి వేస్తున్న రాజకీయ ఎత్తుగడలతో భంగపాటు తప్పని పరిస్థితి ఎదురవుతుందా అన్న సందేహం కలుగుతోంది.

ఎంఎల్‌ఎకు టచ్‌లో పలువురు వైసిపి సభ్యులు ?

వైసిపికి చెందిన ఎనిమిది మంది కౌన్సిలర్లు స్థానిక ఎంఎల్‌ఎ కొలికపూడికి టచ్‌లో ఉన్నట్లు ప్రచారం జోరుగా సాగుతోంది. వీరితోపాటు టిడిపిక చెందిన ముగ్గురు సభ్యులు, ఎంఎల్‌ఎ ఓటుతో కలిపి మొత్తం 12 ఓట్లతో నగర పంచాయతీ చైర్‌పర్సన్ పదవిని దక్కించుకునేందుకు టిడిపి ప్రయత్నిస్తున్నట్లు తెలిసింది.



ఎన్‌టిఆర్ జిల్లా మైలవరం మార్కెట్ యార్డులో తడిసిన మొక్కజొన్న

భారీ వర్షం...

దెబ్బతిన్న మొక్కజొన్న, ధాన్యం

ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాల్లో గురువారం రాత్రి నుండి శుక్రవారం ఉదయం వరకు ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. దీంతో పలుచోట్ల పంటలకు నష్టం వాటిల్లింది. విద్యుత్‌కు అంతరాయం కలిగింది. మైలవరం మార్కెట్ యార్డు కమిటీలో ఆరబోసిన మొక్కజొన్న, ధాన్యం తడిసిపోయాయి. రైతులు తమ పంటలను కాపాడుకునేందుకు పరుగులు తీశారు. ఈదురుగాలులకు ఫ్లెక్సీ బ్యానర్లు, హోర్డింగ్‌లు విరిగిపడ్డాయి. రెడ్డిగూడెం మండలంలోనూ మొక్కజొన్న, ధాన్యం రాసులు తడిసిపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. (పూర్తి వివరాలు లోపలి పేజీల్లో)

డ్రైడేతో మలేరియా, డెంగ్యూ దూరం

విఎంసి కమిషనర్ ధ్యానచంద్ర

ప్రజాశక్తి - విజయవాడ : జాతీయ డెంగ్యూ దినోత్సవం ప్రై డే డ్రై డే పురస్కరించుకొని శుక్రవారం నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర, గవర్నమెంట్ ఆసుపత్రి వద్ద డెంగ్యూ నివారణ అవగాహన ర్యాలీని ప్రారంభించారు. ఇంటి లోపల, పరిసర ప్రాంతాలలో నీటి నిల్వలు ఉన్న ప్రాంతాల్లో లార్వా గుర్తింపు నిర్వహించి, వ్యాధుల సంక్రమణపై అవగాహన కల్పించారు. మలేరియా, డెంగ్యూ వ్యాధులకు కారకాలైన దోమల నిర్మూలనపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించే కరపత్రాలు ఇంటింటికి పంపిణీ చేశారు. ప్రజలతో దోమల నివారణకు తీసుకునే చర్యలు, డ్రైడే ఫ్రైడే కార్యక్రమ ఆవశ్యకత, ధడ సంకల్పంతో మలేరియా, డెంగ్యూ పార్రోలతాం అని ప్రతిజ్ఞ, నినాదాలు చేయించారు. ఈకార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డా.యం సుహాసిని, నగరపాలక సంస్థ బయాలజిస్ట్ సూర్య నాయక్ పాల్గొన్నారు.

విఎంసి ప్రత్యేక కమిటీలకు ఎన్నిక

చైర్మన్, వైస్ చైర్మన్, సభ్యుల నియామకం

ప్రజాశక్తి - విజయవాడ : నగరపాలక సంస్థ ప్రత్యేక కమిటీల చైర్మన్, వైస్ చైర్మన్, సభ్యుల ఎన్నిక శుక్రవారం జరిగింది. నగర సమగ్రాభివృద్ధి ప్రత్యేక కమిటీకి షేక్ రహమతున్నీసా చైర్మన్‌గా, తాటిపర్తి కొండారెడ్డి వైస్ చైర్మన్‌గా, బాపతి కోటిరెడ్డి, యలకల చలపతిరావు, గోదావరి గంగా, పొట్లూరి శివసాయి ప్రసాద్, చెన్నుపాటి కాంతిశ్రీ, బుల్లా విజయ్‌కుమార్, బోయి సత్యబాబు, మరుపిళ్ల రాజేష్, బండి శివశక్తి నాగేంద్ర పుణ్యశీల సభ్యులుగా ఎన్నికయ్యారు. అలాగే ఆర్థిక, ఆడిట్ ప్రత్యేక కమిటీకి చైర్మన్‌గా వియ్యపు అమర్నాధ్, వైస్ చైర్మన్‌గా మొహ్మద్ ఇర్ఫాన్, సభ్యులుగా బంకా శకుంతలాదేవి, కొండాయగుంట మల్లీశ్వరి, యర్రగొర్ల తిరుపతమ్మ, తంగిరాల రామిరెడ్డి, కొంగితల లక్ష్మీపతి, చన్నగిరి రామమోహన్‌రావు, ఉమ్మడిశెట్టి రాధిక, మండేపూడి ఛటర్జీ, ప్రత్యేక ఆహ్వానితులుగా సయ్యద్ అలీమ్ (కో-ఆప్షన్‌మెంబర్) ఎన్నికయ్యారు. మంచినీటి సరఫరా, భూగర్భ మురుగునీటి పారుదల ప్రత్యేక కమిటీ చైర్మన్‌గా మెరకనపల్లి మాధురి, వైస్‌చైర్మన్ బాలిగోవింద్, సభ్యులుగా ఉద్దంటి సునీత, చింతల సాంబశివరావు, అడపా శేషగిరి, మైలవరపు మాధురీలావణ్య, అత్తలూరి ఆదిలక్ష్మీ, ఉమ్మడి వెంకటేశ్వరరావు, అబ్దుల్ అకీబ్ అర్షద్, ఉమ్మడి రమాదేవి, యరడ్ల ఆంజనేయరెడ్డి, ప్రత్యేక ఆహ్వానితులుగా జి.సుభాషిణి (కో-ఆప్షన్‌మెంబర్) ఎన్నికయ్యారు. విద్యా, సాంస్కృతిక ప్రత్యేక కమిటీ చైర్మన్‌గా దేవినేని అపర్ణ, వైస్ చైర్మన్‌గా మోదుగుల తిరుపతమ్మ, సభ్యులుగా చెన్నుపాటి ఉషారాణి, షేక్ రహమతున్నీసా, బాలసాని మణిమ్మ, గోదావరి గంగ, ఉమ్మడి వెంకటేశ్వరరావు, అబ్దుల్ అకీబ్ అర్షద్, అలంపూర్ విజయలక్ష్మి, బాపతి కోటిరెడ్డి, మొహ్మద్ షహీనా సుల్తానా, ప్రత్యేక ఆహ్వానితులుగా ముసునూరు సుబ్బారావు (కో-ఆప్షన్ సభ్యులు) ఎన్నికయ్యారు. పారిశుధ్య, ఆరోగ్య ప్రత్యేక కమిటీ చైర్మన్ గా మొహమ్మద్ రెహానా నాహిద్, వైస్ చైర్మన్‌గా మైలవరపు రత్నకుమారి, సభ్యులుగా అంబటిపూడి నిర్మల కుమారి, భీమిశెట్టి ప్రవల్లిక, మెరకనపల్లి మాధురి, చెన్నుపాటి కాంతిశ్రీ, భీమిరెడ్డి శివ వెంకట జానారెడ్డి, చన్నగిరి రామమోహన్‌రావు, బుల్లా విజయ్‌కుమార్, వీరమాచినేని లలిత, అత్తలూరి ఆదిలక్ష్మీ, ప్రత్యేక ఆహ్వానితులుగా సయ్యద్ అలీమ్ (కో-ఆప్షన్ సభ్యులు) ఎన్నికయ్యారు. క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ చైర్మన్‌గా యరడ్ల ఆంజనేయరెడ్డి, వైస్ చైర్మన్‌గా కలపాల అంబేద్కర్, సభ్యులుగా భీమిశెట్టి ప్రవల్లిక, పొట్లూరి శివసాయి ప్రసాద్, అడపాశేషగిరి, కుక్కల అనిత, వల్లభనేని రాజేశ్వరి, పెనుమత్స శిరీషా, మహాదేవు అప్పాజీరావు, శీరంశెట్టి పూర్ణచంద్రరావు, కొండాయగుంట మల్లీశ్వరి, ప్రత్యేక ఆహ్వానితులుగా సందెపు జగదీష్ (కో-ఆప్షన్ సభ్యులు) ఎన్నికయ్యారు. ఈ కమిటీల్లో కార్పొరేషన్‌లోని ఆయా పార్టీల సభ్యులకు ప్రాతినిధ్యం కల్పించారు. ఈ ప్రత్యేక కమిటీల ఎన్నికను విఎంసి కార్యదర్శి కె వసంతలక్ష్మి నిర్వహించారు.

ప్రమోషన్లపై ఉత్తర్వులకు చర్యలు తీసుకోండి

మంత్రికి ఎన్‌జిఒ నేతలు శివారెడ్డి, విద్యాసాగర్ విజ్ఞప్తి

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : రాష్ట్ర ప్రభుత్వంలోని ఎక్సైజ్ ఉద్యోగులు, వివిధ డిపార్ట్మెంట్లకు సంబంధించిన సర్వీస్ మేటర్లు, ప్రమోషన్ల విషయంలో చర్యలు తీసుకోవాలని, గ్రామ, వార్డు సచివాలయాలలో వైద్య ఆరోగ్యశాఖ విభాగంలో విధులు నిర్వహిస్తున్న గ్రేడ్-3 ఏఎన్‌ఎంలకు ఏఎన్‌ఎంలుగా ఇచ్చిన ప్రమోషన్లకు ఉత్తర్వులు జారీ చేయాలని ఏపి ఎన్జీజీవో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కె.వి.శివారెడ్డి, ఎ.విద్యాసాగర్... రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్రకు విజ్ఞప్తి చేశారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు పిఆర్‌సి కమిషనర్ నియామకంపై, పెండింగ్ డిఎ మంజూరుపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఉద్యోగుల సమస్యలపై ఎన్‌జిఒ నేతలు శుక్రవారం విజయవాడలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ఆయనను కలిశారు. 270 మంది వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగులకు ఏఎన్‌ఎంలుగా జిల్లా వైద్య అధికారి ఉద్యోగోన్నతులు కల్పిస్తూ దస్త్రాన్ని కృష్ణా జిల్లా కలెక్టర్ అనుమతి కోసం పంపారని తెలిపారు. ప్రమోషన్ ఉత్తర్వుల కోసం ఏఎన్‌ఎంలు ఎంతో ఆశగా ఎదురు చూస్తున్నారని తెలిపారు. మంత్రి స్పందిస్తూ తమ ప్రభుత్వంలో ఉద్యోగులందరికీ న్యాయం జరుగుతుందని తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో ఇంకా ఎపిఎన్‌జివో ఎన్టీఆర్ జిల్లా, నగర నాయకులు డి.సత్యనారాయణ రెడ్డి, వి.వి.ప్రసాద్, పి.రమేష్, సి.వి.ఆర్.ప్రసాద్, ఎ.శ్రీనివాస్, వి.సీతారామయ్య, పురుషోత్తంరాజు, బి.వెంకటేశ్వరరావు ఉన్నారు.



మంత్రి రవీంద్రతో చర్చిస్తున్న ఎన్‌జిఒ నేతలు శివారెడ్డి, విద్యాసాగర్ తదితరులు

ఆలపాటి నియామకం పట్ల 'పెన్' హర్షం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఆంధ్రప్రదేశ్ మీడియా అకాడమీ చైర్మన్‌గా సీనియర్ జర్నలిస్ట్ ఆలపాటి సురేష్ కుమార్‌ను రాష్ట్ర ప్రభుత్వం నియమించడం పట్ల ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ న్యూస్ జర్నలిస్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (పెన్) ఒకే ప్రకటనలో హర్షం వ్యక్తం చేసింది. ఈసందర్భంగా నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ (ఇండియా) న్యూఢిల్లీ సంఘ ఉపాధ్యక్షులు బడే ప్రభాకర్, పెన్ నేతలు సింహాద్రి కృష్ణ ప్రసాద్, తాడి రంగారావు, గరికపాటి శివ, బద్దం సుమలత, టీవీ రంగా రావు తదితరుల ఆలపాటికి అభినందనలు తెలిపారు.

రోడ్లపై వర్షం నీరు లేకుండా చర్యలు ధ్యానచంద్ర ఆదేశం

ప్రజాశక్తి - విజయవాడ : రోడ్లపై వర్షం నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అధికారులను ఆదేశించారు. బెంజ్ సర్కిల్ లయోలా కాలేజ్, పిన్నమనేని పాలీక్లినిక్ రోడ్, మున్సిపల్ స్టేడియం, మొగల్రాజపురం ధర్నా చౌక్, గాంధీనగర్ ప్రాంతాల్లో పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం ధర్నా చౌక్ వద్దగల అన్న క్యాంటీన్‌ను పరిశీలించారు. ఆహారంలో నాణ్యత త్రాగునీటి సరఫరా పారిశుధ్య నిర్వహణ వంటి అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈపర్యటనలో జోనల్ కమిషనర్ కె షమ్మీ, చీఫ్ సిటీ ప్లానర్ సంజయ్ రత్నకుమార్, ఇన్చార్జ్ చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ గోపాలకృష్ణ నాయక్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి
జిల్లా వార్తలు 3
శనివారం 17 మే 2025

అకాల వర్షం... విద్యుత్‌కు అంతరాయం



తోట్లవల్లూరులో ధాన్యాన్ని ఆరబోస్తున్న రైతులు



గుడ్లవల్లేరులో మరమ్మతులు చేస్తున్న విద్యుత్ సిబ్బంది

ప్రజాశక్తి-తోట్లవల్లూరు: శుక్రవారం తెల్లవారుజామున మూడు గంటల సమయంలో ఉరుములు మెరుపులతో కూడిన గాలివాన కురిసింది. పగలంతా అధిక ఉష్ణోగ్రతలు రాత్రి సమయంలో అకాల వర్షం సంభవించింది. భారీ శబ్దాలతో కూడిన ఉరుములు, మెరుపులు సంభవించాయి. అనుకోని విధంగా గంటకు పైగా వర్షం కురవడం వల్ల రైతులు పొలాల్లో ఆరబెట్టిన మొక్కజొన్న, ధాన్యం తడిసిపోయాయి. బొడ్డపాడు గ్రామంలో 11 కెవి ట్రాన్స్ఫార్మర్ నేలమట్టం అయ్యింది.

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు: విద్యుత్ అంతరాయంతో ప్రజలు, వ్యాపారస్తులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. మండలంలో శుక్రవారం తెల్లవారుజామున ఉరుములతో కురిసిన భారీ వర్షానికి ప్రజలు భయభ్రాంతులయ్యారు. భారీగా వీచిన గాలులకు, వర్షం కారణంగా వక్షాలు పడిపోవడంతో విద్యుత్ తీగలు తెగిపోయి ఏడు గంటల పాటు విద్యుత్ అంతరాయం గ్రామాలలో ఏర్పడగా, మండల కేంద్రమైన గుడ్లవల్లేరు ప్రధాన సెంటర్లో పదిగంటల పాటు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. దీంతో వ్యాపారస్తులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది విద్యుత్ సరఫరా పునరుద్ధరణలకు కృషి చేశారు.

రైతుల జాబితా సిద్ధం చేయాలి : ఎడిఎ

ప్రజాశక్తి-గన్నవరం: అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకాలపై గ్రామ వ్యవసాయ సహాయకులతో శుక్రవారం ముస్తాబాద్‌లో సమావేశం జరిగింది. ఎడిఎ సునీల్ మాట్లాడుతూ గ్రామ లెవల్‌లో కొంత డేటా వెరిఫికేషన్‌కి ఇవ్వడం జరిగిందనీ, మిగిలిన సమాచారం త్వరగా ఇవ్వాలన్నారు. సమయం తక్కువగా ఉందని త్వరితగతిన వెరిఫికేషన్ పూర్తి చేయాలని ఆదేశించడం జరిగింది. రైతులకు మన రాష్ట్ర ప్రభుత్వం వారు ఏడాదికి మూడు విడతలుగా అందించే పెట్టుబడి సాయం పథకం (20 వేలు పిఎం కిసాన్ తో కలిపి) భాగంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రస్తుతం సొంత భూమి గల రైతుల నమోదు ప్రక్రియ రైతు సేవ కేంద్రం నందు ప్రారంభమైనదన్నారు.అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ 2025 సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం వారు విధివిధానాలు నిర్ణయించడం జరిగిందన్నారు. పథకాలు పొందడానికి అర్హతలు ఈ విధంగా ఉన్నాయని తెలిపారు. సొంత భూమి కలిగి ఉండాలి మరియు ఆ భూమికి ఆధార్ అనుసంధానం చేసి ఉండాలనీ, వ్యవసాయ ఉద్యాన పట్టుకు సంబంధించిన పంటలు సాగు చేసే రైతులు అర్హులు అన్నారు. కుటుంబ యూనిట్‌గా పథకం అమలు చేయబడుతుందన్నారు.

పేదల కోసం పని చేసిన సీతారామయ్య : సిపిఎం

ప్రజాశక్తి-గన్నవరం: పేదల కోసం పనిచేసిన సీతారామయ్య భౌతికంగా లేకున్నా ప్రజల గుండెల్లో ఉంటారని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కళ్లం వెంకటేశ్వరరావు అన్నారు. సూరంపల్లి గ్రామంలో సిపిఎం సీనియర్ నాయకులు మల్లంపాటి సీతారామయ్య మొదటి వర్ధంతి కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఆయన చిత్రపటానికి సిపిఎం నాయకులు పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ. రైతు కుటుంబంలో పుట్టిన సీతారామయ్య జీవితమంతా పేద వర్గాల కోసం పని చేశారని చెప్పారు. నిరు పేదలకు ఇళ్ల స్థలాలు ఇప్పించడంలో, సాగు భూమికి పట్టాలు కోసం జరిగిన అనేక ఉద్యమాల్లో కీలక పాత్ర పోషించారని తెలిపారు. గ్రామంలో పార్టీ అభివృద్ధికి విశేష కృషి చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మల్లంపల్లి ఆంజనేయులు, కైలే జేసుదాసు, కళ్లం రాంబాబు, స్వరూపరాణి, సోమిశెట్టి శ్రీను, కె.శ్రీను, డాక్టర్ కొండలు, చౌటపల్లి రవి, తాతబ్బాయి, మిరప నాగేశ్వరరావు, మల్లంపాటి నారాయణ తదితరులు పాల్గొన్నారు.



సీతారామయ్యకు నివాళులర్పిస్తున్న నాయకులు

సుఖ్‌దేవ్ వర్ధంతి

ప్రజాశక్తి-గుడివాడ : భారత స్వాతంత్ర్య సమరయోధుడు సుఖదేవ్ థాపర్ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని దేశంలోని అసమానతలకు, కార్పొరేట్ దోపిడికి వ్యతిరేకంగా యువత పోరాడాలని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. శుక్రవారం స్థానిక సుందరయ్య భవనంలో సాహితీ స్రవంతి అధ్యక్షులు లంకా సురేంద్ర ఆధ్వర్యంలో సుఖదేవ్ 118వ వర్ధంతిని నిర్వహించారు. సాహితీ స్రవంతి ఉపాధ్యక్షురాలు చోడవరపు రూప సుఖదేవ్‌పై తన స్వీయ కవితను ఆలపించారు. డైట్ కళాశాల విశ్రాంత ప్రిన్సిపాల్ ఎం.వి.జి.ఆంజనేయులు సుఖదేవ్ జీవిత విశేషాలను వివరించారు. అనంతరం సాహితీ స్రవంతి గౌరవాధ్యక్షులు అవిర్నేని వేంకటేశ్వరరావు రచించిన తన జీవిత విశేషాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సాహిత్యాభిమానులు ఆర్‌సిపి రెడ్డి, వై.కోటేశ్వరరావు, వి.కృష్ణకిషోర్, పి.రజని, సురేష్, రేపాని కొండ తదితరులు పాల్గొన్నారు.



కిశోర బాలికలకు అవగాహన



కోడూరులో...

ప్రజాశక్తి-నందివాడ: మండలంలోని తమిరిశ సెక్టార్లో పలు గ్రామాలలో కిశోర వికాసం సమ్మర్ క్లాస్‌లను అంగన్వాడి సెంటర్లో ఏర్పాటు చేశారు. కౌమార దశలో రక్త హీనత బారినపడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ బికేడి భవాని తదితరులు పాల్గొన్నారు. **కోడూరు:** కోడూరు గ్రామపంచాయతీ పరిధిలోని నాయుడుపేట గ్రామంలో గల అంగన్వాడి కేంద్రం నందు కిషోరి వికాసం సమర్ క్లాసులు ప్రారంభించారు. శుక్రవారం కిషోరి బాలికలకు సోషల్ మీడియాపై అవగాహన, కిశోరి బాలికల హక్కులు, పౌష్టికాహారం, కౌమర దశలో రక్తహీనత బారిన పడకుండా తీసుకోవల్సిన జాగ్రత్తలు గురించి ఐసిడిఎస్ సూపర్వైజర్ రాజరాజేశ్వరి వివరించారు. ఈ కార్యక్రమంలో డిస్టిక్ చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్ సిబ్బంది నాగ భవాని, ఏఎన్ఎం ఎన్ సునీత, అంగన్వాడీ ఆశలత, ఆశ వర్కర్ నవ మణి తదితరులు పాల్గొన్నారు. **తోట్లవల్లూరు:** కౌమార దశలో బాలికలు రక్తహీనత బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగమల్లేశ్వరి బాలికలకు వివరించారు .శుక్రవారంగరికపర్రు-2 అంగన్వాడి కేంద్రంలో జరిగిన కిషోర్ వికాసం ప్రోగ్రాంలో ఆమె పాల్గొని కిశోర బాలికలకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. **పమిడిముక్కల:** కౌమార దశలో రక్తహీనత రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ ఉష అన్నారు. శుక్రవారం పమిడిముక్కల అంగన్వాడి సెంటర్‌లో కిశోర బాలికలకు అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ బాల్య వివాహాల వల్ల కలిగే అనర్ధాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో విజయనిర్మల, విజయకుమార్, సుహాసిని పాల్గొన్నారు. **గుడ్లవల్లేరు:** కౌమార దశలో రక్తహీనత గురికాకుండా బాలికలు జాగ్రత్తలు పాటించాలని గుడివాడ ఐసిడిఎస్ సూపర్వైజర్ ఈ వాణి అన్నారు. మండల కేంద్రమైన గుడ్లవల్లేరు ఇందిరా కాలనీ అంగన్వాడి కేంద్రం వద్ద కిశోర్ వికాసం వేసవి విజ్ఞాన శిబిరాన్ని శుక్రవారం నిర్వహించారు. పది అంగనవాడీ కేంద్రాల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో తల్లులు, కిశోర బాలికలు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. **గుడివాడ:** కౌమారదశలో రక్త హీనత భారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలపి ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిణి ఎ విజయ ఫ్లొరెన్స్ పేర్కొన్నారు. శుక్రవారం గుడివాడ పట్టణంలోని గుడివాడ సెక్టార్ 1 పరిధిలో గల బాపూజీనగర్ అంగన్‌వాడీ కేంద్రంలో కిశోర వికాసం వేసవి శిక్షణా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ బికెడి భవాని, అంగన్‌వాడీ కార్యకర్తలు పి కుమారి, బి పద్మక్షమ్మ తదితరులు పాల్గొన్నారు. **ఉయ్యూరు:** బోళ్లపాడు అంగన్వాడి కేంద్రంలో శుక్రవారం యుక్త వయసు బాలల్లో రక్తహీనత లోపం వలన కలిగే నష్టాలపై అవగాహన కార్యక్రమం జరిగింది. అంగన్వాడీ కార్యకర్త ఇందిర కిశోర బాలబాలికలకు రక్తహీనత వలన వచ్చే నష్టాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ వార్డ్ సభ్యులు, జొన్నల లావణ్య, ఏఎన్ఎం రోహిణి లక్ష్మి, ఆశా వర్కర్ సుజాత, అంగన్వాడి వర్కర్స్ జయచింత పాల్గొన్నారు. కాటూరులో అంగన్వాడి కేంద్రం-1లో అంగన్వాడీ కార్యకర్త ఝాన్సీ లక్ష్మి కిషోర్ బాలికలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ సూపర్వైజర్ బి బేబి సరోజినీ తదితరులు పాల్గొన్నారు. **కంకిపాడు:** పెనమలూరు మండలం వణుకూరు, గోసాల, గంగూరు గ్రామాలలోని అంగన్వాడి కేంద్రాలలో కిషోర్ వికాసం సమ్మర్ క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ కే శ్రీలత మాట్లాడారు.



నందివాడలో...



గుడివాడ బస్టాండ్‌ను మెరక చేయాలి : సిపిఎం

ప్రజాశక్తి-గుడివాడ : కొద్దిపాటి వర్షానికి కూడా చెరువులా మారి ప్రయాణీకులకు తీవ్ర అసౌకర్యంగా తయారవుతున్న గుడివాడ బస్టాండును బాగుచేసి ప్రజలకు ఉపయోగపడే విధంగా అందుబాటులోకి తీసుకురావాలని సిపిఎం గుడివాడ మండల కార్యదర్శి ఆర్‌సిపి రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం స్దానిక బస్టాండ్ వద్ద సిపిఎం. ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాలో ఆయన మాట్లాడుతూ నందమూరి హరికష్ణ రవాణా శాఖ మంత్రిగా వున్న సమయంలో గుడివాడ వచ్చి బస్టాండును ఆసియాలోనే రెండవ స్థానంలో వుండేలా సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ప్రభుత్వాలు మారినా హామీ నెరవేరలేదని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి, తక్షణమే తగు చర్యలు తీసుకోవాలని, లేకపోతే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘం కష్ణాజిల్లా ప్రధానకార్యదర్శి గౌరిశెట్టినాగేశ్వరరావు, సిపిఎం నేతలు పి రజని, ఆర్ కొండ, ఎల్ సురేంద్ర, ఎ.ఐటి.యు.సి.నాయకులు కె సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆధార్ కార్డుల జారీకి ప్రత్యేక శిబిరాలు

ప్రజాశక్తి-ఉయ్యూరు: గ్రామాల్లో ఊర చెరువుకట్టలు, కాల్వ గట్లపైన గుడిసెలు వేసుకుని నివసిస్తున్న ఎస్టీ, ఇతర సంచార కులాల వారికి ప్రత్యేక క్యాంపులు నిర్వహించి ఆధార్ కార్డులు జూన్ 2 లోగా అందించేలా చర్యలు తీసుకున్నట్టు ఎంపీడీఓ శేషగిరిరావు తెలిపారు. ముదునూ రులో శుక్రవారం పర్యటించి చెరువుకట్టలపై నివసిస్తున్న యానాది కులాల కుటుంబా లతో మాట్లాడి ఆధార్ కార్డుల అవసరం, ప్రయోజనాలను వివరించి అవగాహన కల్పించారు.

బండి రామకృష్ణకు సత్కారం

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్: మచిలీపట్నం పండ్ల వర్తక సంఘం అధ్యక్షులు బాసా వాసు ఆధ్వర్యంలో కృష్ణాజిల్లా కోఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ చైర్మన్‌గా ఎన్నికైన బండి రామకృష్ణను తన నివాసంలో కార్యవర్గ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ పండ్ల వర్తక సంఘానికి తన వంతు సహకారం అందిస్తానని, అభినందనలు తెలిపిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.



గర్భాశయ సమస్యలపై వైద్య శిబిరం

ప్రజాశక్తి-అవనిగడ్డ: అవనిగడ్డ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మహిళా సాధికారత విభాగం బాపట్ల జిల్లా చెరుకుపల్లికి చెందిన లక్ష్మీనారాయణ హాస్పిటల్ కళ్యాణి ఫెర్టిలిటీ సెంటర్ వారి ఆధ్వర్యంలో ఉచిత మెగా ఫెర్టిలిటీ క్యాంప్ శుక్రవారం నిర్వహించారు. డాక్టర్ జ్యోతి కళ్యాణి ఓబిఎస్ ఫెర్టిలిటీ స్పెషలిస్ట్ పాల్గొని స్త్రీలకు ఉండే గర్భాశయ సమస్యలపై అవగాహన కల్పించారు. నేటి పోటీ ప్రపంచంలో ఒత్తిడితో కూడిన విధి నిర్వహణ కలుషిత ఆహార పదార్థాలు రసాయనాలు వాడకం జంక్ ఫుడ్ వాడకం వ్యక్తిగత పరిశుభ్రత పై అవగాహన లేకపోవడం ఈ సమస్యలకు కారణం అన్నారు. షుగర్ బీపీ థైరాయిడ్ పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ను కలవడానికి వచ్చిన వారికి సంబంధిత పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ వీర కుమారి, జువాలజీ లెక్చరర్ డి నాగమణి, జి పృధ్విజ పాల్గొన్నారు.



గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు

గ్యాలక్సీ ఎంపవర్డ్ కార్యక్రమం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : మారుమూల ప్రాంతాల నుండి ప్రగతిశీల విద్యావేత్తలను తీసుకురావాలనే ఉద్దేశంతో 'గ్యాలక్సీ ఎంపవర్డ్' పేరుతో ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సామ్‌సంగ్ రీజినల్ ఇన్చార్జి ఎం.ప్రతాప్ తెలిపారు. నగరంలోని సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ఉపాధ్యాయులు, ప్రిన్సిపాల్‌లు, నిర్వాహకులకు సాధికారత కల్పించడం ద్వారా విద్యలో గణనీయమైన మార్పును తీసుకురావడంపై దృష్టి సారిస్తుందని తెలిపారు శామ్‌సంగ్, భూటాన్‌లోని మారుమూల, వెనుకబడిన కమ్యూనిటీలలో సేవలందిస్తున్న విద్యావేత్తల కోసం 'గ్యాలక్సీ ఎంపవర్డ్' ఇమ్మర్షన్ ప్రోగ్రామ్‌ను గురుగ్రామ్‌లోని దాని ఎగ్జిక్యూటివ్ బిజినెస్ సెంటర్‌లో నిర్వహించిందని తెలిపారు. ఈ ప్రోగ్రామ్‌లో, ఉపాధ్యాయులు గెలాక్సీ పర్యావరణ వ్యవస్థలోని గ్యాలక్సీ స్మార్ట్‌ఫోన్‌లు, గ్యాలక్సీ బుక్‌లు, టాబ్లెట్‌లు, ఫ్లిప్‌బోర్డ్‌లు, డిస్‌ప్లేలతో ఆచరణాత్మక అనుభవాన్ని పొందారని తెలిపారు.



నేడు ఆటోనగర్‌లో పరిశ్రమల క్రమబద్ధీకరణపై సదస్సు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఆంధ్రప్రదేశ్ ఎంఎస్ఎమ్ఇ ఇండస్ట్రీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పరిశ్రమల ఆర్థిక ప్రక్రియ క్రమబద్ధీకరణ, అభివృద్ధి, అనే అంశంపై ఈ నెల 17న సెమినార్ జరుగుతుందని అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు బాయన వెంకట్రావు తెలిపారు. ఆటోనగర్‌లోని అసోసియేషన్ హాల్‌లో శుక్రవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిశ్రమల ఏర్పాటుకు ప్రఖ్యాత నిపుణులచే వివరించే సెమినార్ శనివారం ఆటోనగర్‌లోని ఆంధ్రప్రదేశ్ ఎంఎస్ఎంఇ ఇండస్ట్రీస్ అసోసియేషన్ హాల్లో జరుగుతుందని అన్నారు. నూతనంగా ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్లో పరిశ్రమల నిర్మించేందుకు, అభివృద్ధికి అనేక ప్రాంతాల్లో క్యాపిటల్ ఇన్‌వెస్ట్‌మెంట్ సెంట్రల్ గవర్నమెంట్ అండ్ స్టేట్ గవర్నమెంట్ అభివృద్ధి గురించి తెలియచేస్తారని అన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్రంలో ఉన్న ఇండస్ట్రీలు అందరూ వినియోగించుకొని వారి వారి అభిప్రాయాలు వారికి ఉన్న డౌట్స్‌ని చర్చించి పూర్తి వివరణ తెలుసుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో డి.దుర్గాప్రసాద్ ఎంఎస్ఎంఇ ప్రెసిడెంట్, పర్వతనేని రవికుమార్ ప్రోగ్రాం కోఆర్డినేటర్, వై.మధు మూర్తి ఎగ్జిక్యూటివ్ నెంబర్, ఎమ్మెస్ రామచంద్రరావు జనరల్ సెక్రెటరీ ఈ కార్యక్రమంలో పాల్గొని రేపు జరగబోవు సెమినార్‌కి అందరు విచ్చేయాలని వివరించారు.

దుర్గమ్మ దేవస్థానంలో సంకీర్తన

ప్రజాశక్తి - వన్‌టౌన్ : సనాతన ధర్మప్రచారం, లలిత కళలకు ప్రోత్సాహం అందించేందుకు గానూ కనకదుర్గమ్మ సన్నిధిలో నూతన రాజగోపురం ప్రాంగణంలో శుక్రవారం సాయంత్రం 6.30 నుండి భక్తి సంకీర్తన ఏర్పాటు చేశారు. కవులూరు గ్రామానికి చెందిన శ్రీ సంతానవేణు గోపాల భజన మండలి సభ్యులు కనకదుర్గకు సంకీర్తన నిర్వహించారు. బి.హెచ్.సువర్ణ కుమారి ఆధ్వర్యంలో భక్త బృందం పలు భక్తి కీర్తనలు లయబద్ధంగా ఆలపించారు. ప్రదర్శన అనంతరం కళా బృందానికి శ్రీ అమ్మవారి దర్శనం కల్పించి, ప్రసాదాలు అందజేశారు.



తడిసిన మొక్కజొన్న, ధాన్యం

పంటలను కాపాడుకునేందుకు రైతుల ఉరుకులు పరుగులు


మైలవరంలో తడిసిన మొక్కజొన్న నింపిన బస్తాలు

గురువారం రాత్రి కురిసిన వర్షానికి పలు ప్రాంతాల్లోని పంటలు తడిసి ముద్దయ్యాయి. కల్లాల్లో ఆరబోసిన ధాన్యం, మొక్కజొన్న తడిసింది. పంటను తడవకుండా కాపాడుకునేందుకు రైతులు ఉరుకులు పరుగులు పెట్టారు. కొన్ని ప్రాంతాల్లో ధాన్యం కొనడం ఆలస్యం అవడంతో అకాల వర్షానికి తడిసి నష్టపోయామని రైతులు కన్నీరుమున్నీరవుతున్నారు.

ప్రజాశక్తి - మైలవరం : గురువారం రాత్రి మైలవరంలో భారీ వర్షం పడింది. ఉదయం నుండి ఎండ వేడిమికి అల్లాడిన జనం రాత్రి పడిన వర్షంతో సేదదీరారు. ఏఎంసీలో ఆరబోసిన మొక్కజొన్న, ధాన్యం తడిశాయి. దీంతో రైతులు పంటను కాపాడుకునేందుకు పరుగులు తీశారు. ఈదురుగాలులకు ఫ్లెక్సీ బ్యానర్లు, హోర్డింగ్‌లు విరిగిపడ్డాయి. ఇటీవల పలుసార్లు పడిన వర్షాలకు ధాన్యం, మొక్కజొన్న తడవడంతో తడిసిన పంటలను కొనేనాథుడు లేడని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తడిసిన ధాన్యం మొక్కజొన్న కొనుగోలు చేయాలని పలువురురైతులు కోరుతున్నారు.

రెడ్డిగూడెం : రెడ్డిగూడెం మండలంలో శుక్రవారం తెల్లవారుజామున భారీ వర్షం పడింది. ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కారణంగా మొక్కజొన్న, ధాళ్వా ధాన్యం రాశులు తడిసి పోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే ధాన్యాన్ని కొనుగోలు చేసే పరిస్థితి ఆలస్యం కావడం, అకాల వర్షాల కారణంగా రాశులుగా పోసిన ధాన్యం తడిసి రంగు మారడం, మొక్కజొన్న కూడా తడిసి పోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈ వర్షం వల్ల తాము తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

కంచికచర్ల : ఎండ వేడితో పాటు తీవ్ర ఉక్కపోతకు ఉక్కిరిబిక్కిరైన ప్రజలు అకాల వర్షంతో కొంత ఉపశమనం పొందారు. గురువారం సాయంత్రం వరకు ఎండ వేడితో పాటు తీవ్ర దెబ్బతీసింది. ఇంతలోనే అర్థరాత్రి 1 గంట సమయంలో వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. ఉరుములు మెరుపులథో భారీ వర్షం కురిసింది. మెరుపులు, ఉరుములకు జనం భయాందోళనకు గురయ్యారు. శుక్రవారం తెల్లవారుజామున వరకు భారీ వర్షంతో పాటు, కొద్దిసేపటి తరువాత జల్లు వాన కురిసింది. భారీ వర్షం ఈదురుగాలులకు గురువారం అర్ధరాత్రి నుంచి శుక్రవారం తెల్లవారుజామున వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. భారీ వర్షానికి రోడ్డు వెంట నీరు పారింది. ఒక్కసారిగా భారీ వర్షం కురవటం వల్ల జనం కొంత ఉపశమనం పొందారు. కానీ శుక్రవారం ఉదయం నుంచి ఎండ లేకపోయినా మళ్ళీ మూగ దెబ్బతీసింది. గాలి లేక జనం ఉక్కిరిబిక్కిరి అయ్యారు. ఈ ప్రాంతంలో రబీలో సాగుచేసిన ధాన్యం వ్యాపారులు కొనేనాథుడు లేక కల్లాల్లో ఆరబోశారు. అర్ధరాత్రి సమయంలో భారీ వర్షానికి ధాన్యం తడవకుండా రైతులు పట్టాలు కప్పేందుకు ఉరుకులు పురుగులు తీశారు.

సప్లిమెంటరీ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి


సూచనలిస్తున్న జిల్లా రెవెన్యూ అధికారి లక్ష్మీ నరసింహం

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : జిల్లాలో పదో తరగతి, ఓపెన్ స్కూల్ సప్లిమెంటరీ పరీక్షల్లో ఎటువంటి మాస్ కాపీయింగ్ జరగకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి ఎం.లక్ష్మీ నరసింహం అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్లోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో పదవ తరగతి, ఓపెన్ స్కూల్ సప్లమెంటరీ పరీక్షల నిర్వహణపై సంబంధిత అధికారులతో డిఆర్ఓ ఎం.లక్ష్మీనరసింహం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఈ నెల 19 నుండి 28 వరకు జరిగే పదో తరగతి సప్లమెంటరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. పదో తరగతి సప్లిమెంటరీ పరీక్షలకు 6,149 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారని, ఇందుకోసం 30 కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఓపెన్ స్కూల్ సప్లిమెంటరీ పరీక్షలు మే, 19 నుండి 24 వరకు జరుగుతాయని, ఈ పరీక్షల్లో 1,677 మంది విద్యార్థులు హాజరవుతున్నారన్నారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద మెడికల్ క్యాంపులు ఏర్పాటుచేయాలని, వేసవిని దృష్టిలో తాగునీరు అందుబాటులో ఉంచాలన్నారు. పదో తరగతి రెగ్యులర్, ఓపెన్ స్కూల్ టెన్త్, ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణకు 59 మంది, చీఫ్ సూపరింటెండెంట్లను, 7 ఫ్లైయింగ్ స్క్వాడ్‌లను నియమించినట్లు తెలిపారు. పరీక్షల నిర్వహణకు 300 మంది ఇన్విజిలేటర్లను నియమించామన్నారు. సమావేశంలో డిఇఒ యు.వి.సుబ్బారావు, నగరపాలక సంస్థ, విద్యుత్, పోస్టల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

చెత్తను తక్షణమే తొలగించాలి

- ఎపిఐఐసి జోనల్ మేనేజర్‌కు సిపిఎం నేతల వినతి - ఆటోనగర్‌లో నేతల పర్యటన

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : విజయవాడ ఆటోనగర్‌లో గుట్టలుగా పేరుకుపోయిన చెత్తను తొలగించాలని కోరుతూ సిపిఎం నాయకులు శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా తూర్పు సిటీ సిపిఎం నగర కార్యదర్శి పుప్పాల కృష్ణ మాట్లాడుతూ విజయవాడ ఆటోనగర్ ఆసియాలో అతిపెద్ద పారిశ్రామికవాడ అన్నారు. 300 చిన్న, మధ్యతరహా పరిశ్రమల్లో వివిధ రకాల కార్మికులు వేల సంఖ్యలో ఈ ప్రాంతంలో పనిచేస్తూ ఉంటారనీ, అలాంటి ప్రాంతం దాదాపు పది రోజుల నుంచి ఎక్కడపడితే అక్కడ చెత్త కుప్పలు దర్శనమిస్తూ డంపింగ్ యార్డ్‌గా మారి తీవ్రమైన దుర్వాసన వెదజల్లుతున్నాయన్నారు. ఇక్కడ పనిచేసే కార్మికులు, వివిధ పనుల నిమిత్తం వెళ్లే ప్రజలు ఈ చెత్త వల్ల ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. ఆటోనగర్‌లో వాయు కాలుష్యం వల్ల ఇప్పటికే ఇక్కడి కార్మికులకు అనారోగ్య సమస్యలు ఉన్నాయని, ఇప్పుడు ఈ చెత్త వల్ల అనారోగ్య సమస్యలు తలెత్తే పరిస్థితి ఉందని అన్నారు. ఆటోనగర్‌లో డ్రైనేజీలో చెత్త పేరుకుపోయి రోడ్లపై మురుగు నీరుందని డంపింగ్ యార్డు సమస్యపై ఒకరిపై ఒకరు చెప్పుకుంటూ సమస్య పరిష్కరించకుండా తాత్సారం చేస్తున్నారన్నారు. ఇప్పటికే బయట నుండి పనులు రావడం లేదని గగ్గోలు పెడుతుంటే అధ్వానంగా ఉన్న ఈ పారిశుధ్యం వల్ల అసలే రాకుండా పోయే ప్రమాదం ఉందని తెలిపారు..విఎంసి అధికారులు, ఎపిఐఐసి అధికారులు చెత్తను తరలించేందుకు వెంటనే ఏర్పాట్లు చేయాలని డిమాండ్ చేశారు. దుర్గంధం వెదజల్లుతూ దోమలు పెరిగిపోయి అతిసార వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందేమోనని కార్మికులు ఆందోళన చెందుతున్నారన్నారు. గతంలో నగరంలో డయేరియా, కలరా విజృంభణ వంటి ఘటనలు దృష్టిలో పెట్టుకుని ఇప్పటికైనా అధికారులు స్పందించి ఈ సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ విషయమై ఎపిఐఐసి జోనల్ మేనేజర్ కె.బాబ్జిని కలిసి చెత్తను వెంటనే తొలగించి పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, కార్మికులు అనారోగ్యానికి గురికాకుండా చూడాలని వినతిపత్రం అందచేశారు. ఈ పర్యటనలో సిఐటియు నగర నాయకులు ఎన్.నాగేశ్వరరావు, సిఐటియు తూర్పు నగర అధ్యక్షులు వి.బి.రాజు, సిఐటియు తూర్పునగర నాయకులు వి.గురుమూర్తి డి.రవీంద్రబాబు, స్థానికులు షేక్ బాబ్జి తదితరులు పాల్గొన్నారు.


పేరుకుపోయిన చెత్తను పరిశీలిస్తున్న నాయకులు



వివరాలు వెల్లడిస్తున్న నందిగామ ఎసిపి తిలక్

యువతి హత్య కేసులో నిందితుడు అరెస్టు : ఎసిపి తిలక్

ప్రజాశక్తి - నందిగామ :


మే 1న నందిగామలో వివాహిత మహిళను అతి కిరాతకంగా 23 కత్తిపోట్లు పొడిచి హత్య చేసి పరారైన నేరస్తుని నందిగామ పోలీసులు పట్టుకున్నారు. శుక్రవారం నందిగామ ఎసిపి తిలక్ నిందితుడిని మీడియా ముందు ప్రవేశపెట్టారు. పోలీసుల కథనం ప్రకారం... నందిగామ కెవిఆర్ కళాశాల వద్ద నివసించే మల్లెల దుర్గా స్రవంతి అనే మహిళతో అచ్చి నరసింహారావు (పెద బబు) గత కొంతకాలంగా వివాహేతర సంబంధం కొనసాగిస్తున్నాడు. ఈ నేపథ్యంలో పెద్దబాబు ఆమెపై అనుమానం, ఆర్థిక లావాదేవీలు కారణంగా ఇద్దరి మధ్య ఘర్షణలు తలెత్తడంతో 23 కత్తిపోట్లు పొడిచి హత్య పరారయ్యాడు. నిందితుడు అచ్చి నరసింహారావును పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి చందాపురం బైపాస్ వద్ద పట్టుకున్నట్టు తెలిపారు. ఇతనిపై గతంలో 9 కేసులు నమోదైనట్లు పేర్కొన్నారు. నిందితుడు నరసింహారావు వద్ద నుండి కత్తి, సెల్‌ఫోను, కారును సిజ్ చేసి కోర్టులో హాజరు పరుస్తున్నట్లు ఎసిపి తిలక్ వెల్లడించారు. ఈ కేసును ఛేదించిన నందిగామ సిఐ నాయుడు, ఎస్సై అభిమన్య సిబ్బందికి రివార్డులు అందించారు.

ముందస్తు జాగ్రత్తలతో డెంగ్యూ నివారణ

అవగాహనా ర్యాలీలో డిఎంహెచ్ఒ డాక్టర్ శర్మిష్ట


బందరులో...

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): ముందస్తు జాగ్రత్తలు పాటిద్దాం డెంగ్యూ వ్యాధిని ప్రాల దొలదం అని కష్ణాజిల్లా వైద్యారోగ్య శాఖ అధికారిని డాక్టర్ ఎస్. శర్మిష్ట అన్నారు.జాతీయ డెంగ్యూ దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం జిల్లా కార్యాలయం నుండి పరాసుపేట సెంటర్ వరకు డెంగు వ్యాధిపై అవగాహ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారిని మాట్లాడుతూ డెంగు వైరస్ వలన వస్తుందని ఇది మనిషి నుంచి మనిషికి ఎడిస్ ఈజిప్ట్ దోనుల ద్వారా సంక్రమిస్తుందని దీనినే టైగర్ దోమ అని పిలుస్తారు ఈ దోమలు ఇంటి లోపల, ఆవరణలో పగటిపూట మాత్రమే కుడతాయన్నారు. ముఖ్యంగా దీని లక్షణాలు ఆకస్మికంగా తీవ్రమైన జ్వరము, తలనొప్పి, విపరీతమైన కండరాలు కీళ్ల నొప్పులు కంటి కదలిక తగ్గుట మరియు నొప్పి కొన్ని సందర్భాలలో శరీరంపై ఎర్రటి దద్దుర్లు, చిగుళ్ల నుండి రక్తస్రావము, అధిక దాహము, నోరు ఎండిపోవుట మొదలైనవి ప్రధానమైనవి డెంగ్యూ లక్షణాలు అని కాబట్టి ముందస్తు జాగ్రత్తలతో డెంగ్యూ నివారించవచ్చు అన్నారు. రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ వారు ఈ ఏడాది నీటి నిల్వలను పరిశీలించండి, శుభ్రం చేయండి, మూతలు పెట్టండి డెంగు వ్యాధిని ఓడించండి అనే నినాదంతో ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించడం జరిగిందన్నారు..జిల్లా మలేరియా అధికారి బి. రామారావు మాట్లాడుతూ ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు, చిన్నపిల్లలు, దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నవారిలో ప్రమాదకరంగా ఉండే అవకాశం ఉందని . డెంగీ జ్వరము,డెంగీ ఎమరేజ్ జ్వరము,డెంగీ షాక్ సింద్రోమ్ వంటి లక్షణాలలో డెంగ్యూ ఎమరేజ్ జ్వరం, షాక్ సింద్రోమ్ ప్రమాదకరమైనవని కావున డెంగు వ్యాధి వచ్చిన తదుపరి చికిత్స తీసుకోవడం కంటే ముందే నివారణ చర్యలు ప్రతి ఒక్కరూ తీసుకోవలసినదిగా సూచించారు.ముఖ్యంగా ఇంటి లోపల. ఆవరణలో ఎక్కడ మూత లేకుండా కొద్దిగా కూడా నీళ్ల నిల్వ ఉండకూడదు. ఉదాహరణకు పూల కుండీలు క్రింద, పెంకులు, కొబ్బరి బోండాలు, రుబ్బురోలు, పనికిరాని వస్తువులు, పాత టైర్లు తాగి పడేసిన టీ కప్పులు సీసాలు, నీటి ట్యాంకులు,పంపులు, కూలర్లు నీటి గుంటలో ప్రధానమైనవన్నారు. కాబట్టి ప్రతి ఒక్కరు డెంగ్యూ నివారణ పై అవగాహన కలిగి ఉండాలన్నారు. **తోట్లవల్లూరు:** మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న అన్ని గ్రామాలలో శుక్రవారం డెంగ్యూ గురించి అవగాహన ర్యాలీ, సదస్సులు నిర్వహించారు. జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా అన్ని ప్రాథమిక ఉప ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో డెంగ్యూ నివారణ గురించిన ప్రతిజ్ఞ మరియు ఆరోగ్యంపై ప్రజలకు ఆరోగ్య సిబ్బంది అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మలేరియా సబ్ యూనిట్ అధికారి శ్రీనివాస్, పిహెచ్సి వైద్యాధికారిణి మాధవి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పద్మ, హెల్త్ సూపర్వైజర్ అనిల్ కుమార్, ఏఎన్ఎం శైలజ పాల్గొన్నారు.


తోట్లవల్లూరులో...

సుబ్రహ్మణ్యేశ్వరస్వామిని దర్శించుకున్న న్యాయమూర్తులు



ప్రజాశక్తి-మోపిదేవి. మోపిదేవి గ్రామంలో వేంచేసి ఉన్న వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామివారిని శుక్రవారం పలువురు న్యాయమూర్తులు దర్శించుకున్నారు. కృష్ణాజిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.గోపి, ప్రిన్సిపల్ జిల్లా న్యాయమూర్తి వి.స్వర్ణలత ప్రిన్సిపల్ జిల్లా జడ్జీ, అరవ అదనపు జిల్లా న్యాయమూర్తి పి.పాండురంగ రెడ్డి తొలుత నాగపుట్టలో పాలు పోసి గర్భాలయంలో స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పర్యవేక్షణ అధికారులు బొప్పన సత్యనారాయణ, అచ్యుత మధుసూదన్‌రావు న్యాయమూర్తులకు స్వామివారి చిత్ర పటాన్ని, ప్రసాదాలు అందజేశారు.

పశువుల దాణా పంపిణీ

ప్రజాశక్తి-మొవ్వ: మండల కేంద్రమైన మొవ్వ ప్రాంతీయ పశు వైద్యశాలలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం 50 శాతం సబ్సిడీపై 16 టన్నుల పశువుల దాణా బస్తాలను మండలంలోని పశు వైద్యశాలలకు పంపిణీ చేశారు. 50 కిలోల పశువుల దాణా బస్తా 1110 రూపాయలు ఉండగా 50 శాతం సబ్సిడీపై 555కి రైతులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ దివాకర్, టిడిపి మండల అధ్యక్షులు లింగమనేని రామలింగేశ్వరరావు, పశు వైద్యాధికారి డాక్టర్ మనోజ్ పాల్గొన్నారు. అలాగునే చినముత్తేవిలో పాడి పశువులకు 50 శాతం సబ్సిడీ పైన సమీకుతాన కట్టలు పంపిణీ చేశారు.



ఈసెట్‌లో గుడ్లవల్లేరు విద్యార్థులకు ర్యాంకులు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు: ఈసెట్ 2025లో గుడ్లవల్లేరు ఎఎఎన్ఎం అండ్ వివిఆర్ఎస్ఆర్ పాలిటెక్నిక్ విద్యార్థులు 25 లోపు 11 ర్యాంకులు, 100 లోపు 52 ర్యాంకులు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపల్ రాజశేఖర్ శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ విద్యార్థులు ఈసెట్‌లో అత్యుత్తమ ర్యాంకులు సాధించడం ఆనందంగా ఉందన్నారు. ఇది తమ బోధనావళికి, ప్రాక్టికల్ శిక్షణ విధానానికి అద్దం పడుతుందని తెలిపారు. మేక మహేష్ 6వ ర్యాంకు, కె.సారధి కుమార్ 9వ ర్యాంకు, బి.అఖిల్ 11వ ర్యాంకు, జె.సహస్ర 12వ ర్యాంకు, మహేశ్వరీ 15వ ర్యాంకు, టి.బాలకౌశిక్ 18వ ర్యాంకు, కె.రమ్యశ్రీ 23వ ర్యాంకు సాధించారని తెలిపారు. వందలోపు కంప్యూటర్ బ్రాంచ్ నుండి 21 మంది విద్యార్థులకు, ఈసీఈ బ్రాంచ్ నుండి 12 మంది విద్యార్థులకు, మెకానికల్ బ్రాంచ్ నుండి 10 మంది విద్యార్థులకు, ఇఇఇ బ్రాంచ్ నుండి నలుగురు విద్యార్థులకు, ఏఐఎంఎల్ బ్రాంచ్ నుండి ముగ్గురు విద్యార్థులకు, సివిల్ బ్రాంచ్ నుండి ఇద్దరు విద్యార్థులకు ర్యాంకులు వచ్చాయని పేర్కొన్నారు. ర్యాంకులు సాధించిన విద్యార్థులను, ప్రత్యేక శిక్షణనిచ్చిన అధ్యాపకులు, విభాగాధిపతులను యాజమాన్య సభ్యులు చైర్మన్ డా.వల్లూరుపల్లి నాగేశ్వరరావు, సెక్రటరీ, కరెస్పాండెంట్ వల్లూరుపల్లి సత్యనారాయణరావు, కో సెక్రటరీ, కరెస్పాండెంట్ వల్లూరుపల్లి రామకృష్ణ, ప్రిన్సిపాల్ రాజశేఖర్ అభినందించారు.








నీటి సరఫరాలో నిర్లక్ష్యం

ప్రజాశక్తి-నందివాడ

మండలంలోని ఇలపర్రు పంచాయతీ లక్ష్మీనరసింహాపురం గ్రామంలో సమయపాలన పాటించకుండా నీటి సరఫరాపై నిర్లక్ష్యం వహిస్తున్న సిబ్బంది కుళాయిలకు నీటిని విడుదల చేస్తున్నా సత్యనారాయణపురం, సాయి నగర్, కాలభైరవ స్వామి వీధి, పలుచోట్ల కుళాయిలకు ఎప్పుడో పాతకాలంలో వేసిన పైపులు కారణంగా నీరు రాక గ్రామస్తులు నానా అవస్థలు పడుతున్నారు. ఉదయం, సాయంత్రం తక్కువ సమయం మాత్రమే నీటి విడుదల చేస్తున్నా సమయ పాలనలో పూర్తి నిర్లక్ష్యం వహిస్తున్నా తమకేమీ పట్టనట్లుగా పంచాయతీ కార్యదర్శి వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సుమారు మూడు వేల జనాభా ఉన్న పంచాయతీలో నీటి సమస్యను పట్టించుకోపోతే ఎలాగని అధికారాలను ప్రశ్నిస్తున్న గ్రామస్తులు. ఇప్పటికైనా సమయపాలన పాటించి సక్రమంగా కుళాయిలకు నీటి విడుదల చేయ్యాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

మత్స్యకార సంఘాల బలోపేతానికి కృషి

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో మత్స్యకార సహకార సంఘాలు బలోపేతానికి కషి చేస్తున్నట్లు కష్ణాజిల్లా మత్స్యకార సహకార సంఘం అధ్యక్షుడు కొక్కిలిగడ్డ నాగ రమేష్ అన్నారు. నాగ రమేష్ అధ్యక్షతన శుక్రవారం మచిలీపట్నంలోని మత్స్య శాఖ జాయింట్ డైరెక్టర్ కార్యాలయంలో జిల్లా మత్స్యకారుల సహకార సంఘం డైరెక్టర్ల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పలు పథకాల ద్వారా సహకార సంఘాల బలోపేతానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా సహకారం అందిస్తున్నాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు మత్స్యకార సేవా పథకం ద్వారా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం సముద్రంలో చేపల వేట నిషేదం భతిని రూ.10వేలు నుంచి రూ.20వేలుకు పెంచి మత్స్యకారుల ఖాతాలకు జమ చేసిందన్నారు. మత్స్యశాఖ జేడీ నాగరాజు మాట్లాడుతూ మత్స్యకారుల ఆర్థిక పరిపుష్టితకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు తోడ్పడతాయని మత్స్యకారులు సహకార సంఘాలు సక్రమంగా నిర్వహించుకోవాలని కోరారు. మత్స్యకారుల ఫెడరేషన్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్, గోవిందరావు, టెక్నికల్ టీం మెంబర్ వెంకట రమణ పలు పథకాలపై అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో మత్స్యకారుల సహకార సంఘం సీనియర్ నాయకుడు లకనం నాగాంజనేయులు, విష్ణుమూర్తుల శ్రీనివాసరావు, మోక విష్ణు వర్ధనరావు, కర్రి కష్ణమూర్తి, లంకే భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న నాగరమేష్

సమ్మెను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్: దేశవ్యాప్త సమ్మెలో ఆటో కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని మచిలీపట్నంలో ప్రజాసంఘాల నాయకులు పిలుపునిచ్చారు.శుక్రవారం సాయంత్రం ఆటో స్టాండ్ వద్ద కార్మికులకు కరపత్రాలు పంపిణీ చేసి సమ్మెలో పాల్గొనాల్సిన ఆవశ్యకతను సిఐటియు నగర కార్యదర్శి బూర సుబ్రమణ్యం వివరించారు. జిల్లా ఉపాధ్యక్షులు మరాపు పోలినాయుడు, మండల సీఐటీయు కార్యదర్శి చిరువోలు జయరావు తదితరులు పాల్గొన్నారు.

మచిలీపట్నం రూరల్: కార్మిక చట్టాలను నిర్వీర్యం చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా చేపట్టనున్న దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ సిఐటియు ఆద్వర్యంలో శుక్రవారం మచిలీపట్నం మండలం పోతేపల్లి గ్రామంలోని జ్యూయలరీ పార్క్ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి బూరా సుబ్రహ్మణ్యం, రూరల్ కార్యదర్శి సిహెచ్ జయారావు, నాయకులు ఎ రమాదేవి, లక్ష్మి, ఎమ్‌డి యూనస్ తదితరులు పాల్గొన్నారు.

సైనికులకు మద్దతుగా తిరంగా ర్యాలీ

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్: ఆపరేషన్ సింధూర్ లో విజయం సాధించిన భారత సైన్యాన్ని అభినందిస్తూ శుక్రవారం భారీ జాతీయ పతాకంతో కృష్ణా విశ్వ విద్యాలయంలో తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కె.రాంజీ మాట్లాడుతూ ఆపరేషన్ సింధూర్‌లో మచిలీపట్నం బెల్ కంపెనీ తయారు చేసిన నైట్ విసన్ లెన్స్ కీలక పాత్ర పోషించడం గర్వంగా ఉందన్నారు. పాకిస్తాన్ లో పౌరులకు నష్టం జరగకుండా ఉగ్రవాద స్థావరాలు, ఎయిర్ బేస్‌లను ధ్వంసం చేయడం భారతదేశం నిజాయితీకి నిదర్శనమని కొనియాడారు. యువత దేశ సంక్షేమం దృష్ట్యా అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య ఎన్ ఉష, ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజయకుమారి, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాంబాబు, ఫైనాన్స్ ఆఫీసర్ రతన్, పీడీ గోపి తదితరులు పాల్గొన్నారు. **మచిలీపట్నం అర్బన్:** ఆపరేషన్ సింధూర్ విజయవంతమైన నేపథ్యంలో భారత సైన్యానికి మద్దతుగా శుక్రవారం బందరు పురవీధుల వెంట తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కృష్ణాజిల్లా మార్కెట్ కమిటీ సొసైటీ చైర్మన్ బండి రామకృష్ణ, టిడిపి నాయకులు కొనకళ్ల జగన్నాథరావు, మాజీ మున్సిపల్ చైర్మన్ మోటుమర్రి బాబా ప్రసాద్, బిజెపి జిల్లా అధ్యక్షులు గుత్తికొండ రాజబాబు, టిడిపి నగర అధ్యక్షుడు ఇలియాస్ బాషా తదితరులు పాల్గొన్నారు.





ఉత్సాహంగా పశు ప్రదర్శన, బండి లాగుడు పోటీలు

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ మండలం లింగాలపాడు శ్రీ లక్ష్మీ పేరంటాల అమ్మవారి తిరునాళ్ల పురస్కరించుకొని గ్రామంలోని జిల్లా పరిషత్ ఆవరణలో ఉభయ తెలుగు రాష్ట్రాల స్థాయిలో పశు ప్రదర్శన బండలాగుడు పోటీలు కొనసాగుతున్నాయి. శుక్రవారం సాయంత్రం జూనియర్ ఒంగోలు జాతి ఎడ్ల బండలాగుడు పోటీలను మండల టిడిపి ఉపాధ్యక్షుడు ఉమ్మనేని విక్రం ప్రారంభించారు. 8 జతలు పాల్గొన్న జూనియర్ ఎడ్లకు 17 క్వింటాల 50 కేజీల బరువుతో బండలాగుడు పోటీలను పలు గ్రామాల నుండి ప్రజలు రైతులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి తిలకించారు.. గురువారం రాత్రి న్యూ క్యాటగిరి ఒంగోలు జాతి ఎడ్ల బండలాగుడు పోటీల్లో పల్నాడు జిల్లా కోసూరు మండలం ఉటయ్యందన గ్రామం సంపటం వీర బ్రహ్మనాయుడు ఎడ్ల జత 3,823 అడుగుల దూరం లాగి మొదటి స్థానంలోనూ, తెలంగాణ రాష్ట్రం సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ మండలం హుజూర్నగర్ గ్రామానికి చెందిన జక్కుల సహస్ర యాదవ్ కోదాడ మండలం కోదాడ గ్రామానికి చెందిన షేక్ హుస్సేన్ కంబైన్ ఎడ్ల జత 3559 అడుగుల దూరం లాగి రెండో స్థానంలోనూ, తెలంగాణ రాష్ట్రం రంగారెడ్డి జిల్లా మేడ్చల్ మండలం తుర్కాంపల్లి గ్రామానికి చెందిన డి రోహన్ బాబు 3,505 అడుగుల దూరం లాగి మూడో స్థానంలో నిలిచాయి. కృష్ణాజిల్లా తోట్లవల్లూరు మండలం చిన్న పులి పాత గ్రామం కృష్ణాజిల్లా గన్నవరం మండలం ఎంపల్లి గ్రామం కొలుసు శ్రీనివాస్ యాదవ్‌ల కంబైన్ జత 3,002 అడుగుల దూరం లాగి నాలుగో స్థానంలో, ప్రకాశం జిల్లా పొల్లలచెరువు మండలం మర్రి వేముల గ్రామం సిద్ధి మల్లేశ్వరి ఎడ్ల జత 2,830 అడుగుల దూరం లాగి 5వ స్థానంలో నిలిచాయి, పలనాడు జిల్లా మాచవరం మండలం కొత్తపాలెం గ్రామం యామిని మోహన్ శ్రీ ఎడ్ల జత 2750 అడుగుల దూరంలాగే ఆరో స్థానంలో నిలిచాయి, గెలుపొందిన ఎడ్ల యజమానులకు పశుపోషక కమిటీ సభ్యులు అత్తులూరి వెంకటరావు వడ్లమూడి శ్రీనివాసరావు రాంబాబు మధుసూదన్‌రావు శివాజీ వెంకటేశ్వరరావు శ్రీహర్ష నగదు జ్ఞాపకం అందజేయగా అంబర్పేట సత్తెమ్మ తల్లి దేవాలయం మాజీ చైర్మన్ గరికిపాటి భాస్కరం సోదరులు ఎడ్ల యజమానులకు నూతన వస్త్రాలు అందజేశారు.


పోటీ ప్రదర్శన దృశ్యం



కాట్రా సత్యనారాయణకు సన్మానం

ప్రజాశక్తి - నందిగామ : ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ టీమ్ ప్రతినిధి అమ్మినేని జ్వాలా ప్రసాద్ ఆధ్వర్యంలో రావూరి రమేష్, ఉన్నం హనుమంతరావు, గింజుపల్లి రమేష్, న్యాయవాదులు శాఖమూరి రవి కుమార్, కొనకంచి శ్రీనివాసరావు అదనపు జిల్లా కోర్టు నందిగామ ఎపిపిగా నియమితులైన కాట్రు సత్యనారాయణను శాలువా, బొకేలతో శుక్రవారం సన్మానించారు. 2024 ఎన్నికల సమయంలో ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య ఆదేశాల మేరకు అమ్మినేని జ్వాలా ప్రసాద్ ఆధ్వర్యంలో ల్యాండ్ టైటిలింగ్ యాక్టివ్ టీం గ్రామాల్లో పర్యటించి కూటమి ప్రభుత్వం విజయానికి కృషి చేశారు. ఆ టీం సభ్యులతో పాటు సత్యనారాయణ పనిచేశారు. ఈ సందర్భంగా టీం సభ్యులు పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ తమ టీం సభ్యులకు పదవి రావడం ఆనందంగా ఉందని తెలిపారు. కార్యక్రమంలో పశువుల డాక్టర్ తులసి, సర్పంచి మల్లాది రాణి, రైతులు పాల్గొన్నారు.



యాత్ర ప్రారంభిస్తున్న ఎంఎల్ఎ గద్దె రామ్మోహన్‌రావు

ఒయాసిస్ జననీ యాత్ర ప్రారంభం

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ : మే నెలను మాతృత్వ మాసంగా జరుపుకోవడానికి, అత్యంత నమ్మకమైన ఫెర్టిలిటీ ఎక్స్‌పర్ట్ అయిన ఒయాసిస్ ఫెర్టిలిటీ ఆధ్వర్యంలో శుక్రవారం జననీ యాత్రను ప్రారంభించారు. నగరంలోని ఒయాసిస్ హాస్పిటల్‌లో ఎంఎల్ఎ గద్దె రామ మోహన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రముఖ వైద్యులు సుజాత మాట్లాడుతూ విజయవాడ నుండి మొదలు పెట్టి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ అంతటా 30 రోజుల పాటు, 30-పట్టణాల్లో జర్నీ అనే ఒక ప్రత్యేక కార్యక్రమం ప్రారంభించినట్లు తెలిపారు. ఒయాసిస్ జనని యాత్ర బస్సు ప్రారంభ కార్యక్రమంలో, ఒయాసిస్ ఫెర్టిలిటీ సైంటిఫిక్ హెడ్, క్లినికల్ ఎంబ్రియాలజిస్ట్ డాక్టర్ కృష్ణ చైతన్య ఎం, ఒయాసిస్ ఫెర్టిలిటీ రీజినల్ మెడికల్ హెడ్, ఫెర్టిలిటీ స్పెషలిస్ట్ డాక్టర్ వెంకట సుజాత వెల్లంకి పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

రెచ్చిపోతున్న ఇసుక మాఫియా అడ్డుకోని అధికారులు

ప్రజాశక్తి - వత్సవాయి : ఇందుగుపల్లి గ్రామంలో ఇసుక తెలంగాణకు అక్రమ రవాణా జరుగుతుందని నియోజకవర్గ ఆర్టిఐ విభాగ అధ్యక్షులు మాజీ సొసైటీ అధ్యక్షులు వాసిరెడ్డి కృష్ణారావు ఆరోపించారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఇసుక అక్రమ రవాణా వత్సవాయి మండలం ఇందుగుపల్లి గ్రామంలో అధికార పార్టీ వారి అండదండలతో విచ్చలవిడిగా చేస్తున్నారని తెలిపారు. ఇసుక అక్రమ రవాణా వలన మంచినీటి బోర్లు ఎండిపోయాయని భూగర్భ జలాలు తగ్గిపోయాయని తెలిపారు. 10 గ్రామాలకు మంచినీటి సరఫరా జరుగుతుందని దీంతో గ్రామాల ప్రజలు మంచినీటి కొరత వల్ల ఫీవర్ ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. అధికారులు ఎన్నిసార్లు విన్నవించుకున్నా పట్టించుకోవటం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు, పోలీసు వారు ఇసుక రవాణాన్ని ఆపండి అని విన్నవించుకున్నారు. ఆయన వెంట రాష్ట్ర చేనేత విభాగ అధ్యక్షులు పెంటి శ్రీనివాసరావు, న్యాయవాది శివరాత్రి పథ్వీ రాజ్, ఎస్‌టి సెల్ నాయకులు లాహోరి బద్దు నాయక్ ఉన్నారు.

అమర జవాన్లకు జోహార్లు

ప్రజాశక్తి - నందిగామ : ఆపరేషన్ సింధూర్, విజయవంతం అవడంతో జాతీయ జెండాలను పట్టుకుని నందిగామ పట్టణంలో ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కార్యాలయం నుంచి గాంధీ సెంటర్ వరకు శుక్రవారం తిరంగా ర్యాలీ నిర్వహించారు. నందిగామ మున్సిపల్ చైర్‌పర్సన్ మండవ కృష్ణకుమారి అమర జవాన్లకు జోహార్లు అర్పించారు. నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ మాట్లాడుతూ తిరంగ యాత్ర అమరులకు ఘన నివాళి, ఆపరేషన్ సిందూర్ దేశ ప్రజలందరికీ విజయమన్నారు.

వత్సవాయి ఇన్చార్జి ఎంపిడిఒగా నితిన్

ప్రజాశక్తి - వత్సవాయి : జగ్గయ్యపేట ఎంపిడిఒ నితిన్ వత్సవాయి మండల ఇన్చార్జి ఎండిఒగా నియమితులయ్యారు. వత్సవాయి ఎంపిడిఒ రాంబాబు సెలవులపై వెళ్లడంతో ఆయన స్థానంలో ఇన్చార్జిగా నితిన్ నియమితులయ్యారు జిల్లా ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు జారీ చేశారు.

కిశోర బాలికల్లో రక్తహీనతను గుర్తించాలి

ప్రజాశక్తి - వత్సవాయి : కౌమార దశలోనే కిషోర్ బాలికలకు రక్తహీనత గుర్తించాలని లక్ష్మీ భార్గవి అన్నారు. పెనుగంచిప్రోలు మండలం ఆనీగండ్లపాడు గ్రామంలో సిడిపిఒ లక్ష్మీ భార్గవి ఆదేశాల మేరకు సూపర్వైజర్ ఉషారాణి ఆధ్వర్యంలోకౌమార దశలోని కిశోర బాలికలకు రక్తహీనత గురించి వివరించారు. 18 సంవత్సరాలలోపు పిల్లలకు వివాహాలు చేయకూడదని అన్నారు. అలా చేస్తే చట్టరీత్యా నేరమన్నారు. రక్తహీనతను అధిగమించేందుకు తీసుకోవాల్సిన ఆహారం గురించి వివరించారు. రక్తహీనత ఉన్న బిడ్డను గుర్తించి వారికి మంచి పోషక విలువలు ఉన్న ఆహారాన్ని అందజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్, ఎఎన్ఎం ఆశా వర్కర్లు అంగన్వాడీ టీచర్లు కిశోర బాలికలు, తల్లులు పాల్గొన్నారు.





నేత్రదానం

ప్రజాశక్తి - తిరువూరు : సిపిఎం దివంగత కార్యకర్త జాదం సర్వేశ్వరరావు భార్య మంగమ్మ (70) శుక్రవారం మృతి చెందటంతో ఆమె కుమారుడు దుర్గారావు ఆమె నేత్రాలను దానం చేశారు. లైన్స్‌క్లబ్ నాయకులు పి.వెంకటేశ్వరరావు, రాజేష్ ఖన్నా విజ్ఞప్తి మేరకు ఎల్.వి. ప్రసాద్ కంటి ఆసుపత్రి సిబ్బంది నేత్రాలను సేకరించారు. మృత దేహాన్ని సిపిఎం సీనియర్ నాయకులు గుళ్లపల్లి వెంకటరత్నం, ఎస్.వి.భద్రం, ఎస్.సురేష్ తదితరులు సందర్శించి నివాళు లర్పించారు.

సురేంద్ర బాబుకు నివాళి

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ పట్టణ వాస్తవ్యులు, సీనియర్ ఎల్ఐసి ఏజెంట్, టిడిపి సీనియర్ నాయకులు కొండూరి వెంకట రమణ మేనమామ చావా సురేంద్రబాబు దశ దిన కర్మ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. నందిగామ మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి పాల్గొన్నారు. చావా సురేంద్రబాబు చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. గవర్నమెంట్ హాస్పిటల్ చైర్మన్ వేపూరి నాగేశ్వరరావు, టిడిపి సీనియర్ నాయకులు అమ్మి నేని జ్వాలా ప్రసాద్, కొండూరు వెంకటరమణ, కొప్పాకుల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

టిడిపి మూలపాడు గ్రామ అధ్యక్షునిగా నాగరాజు

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : మూలపాడు గ్రామ టిడిపి అధ్యక్షులుగా కాకి నాగరాజు ఎన్నిక అయ్యారు. ఈ సందర్భంగా టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి జంపాల సీతారామయ్య కార్యాలయంలో నాగరాజు కలవగా, నాగరాజును శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి కార్యకర్తల నాయకులు పాల్గొన్నారు.



వినూత్నంగా ఉపాధ్యాయుల ప్రచారం

ప్రజాశక్తి - తిరువూరు : రెండేళ్లుగా పది పరీక్షల్లో మండల స్థాయిలో మంచి ఫలితాలు సాధిస్తున్న గానుగపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చేరాల్సిందిగా పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది వినూత్నంగా ప్రచారం చేస్తున్నారు. పది పరీక్షల్లో పాఠశాల సాధించిన ఫలితాలతో పాటు, పాఠశాలలో విద్యార్థులకు కల్పించే సౌకర్యాలను లౌడ్ స్పీకర్ ద్వారా వివరిస్తున్నారు. శుక్రవారం గానుగపాడు, చింతలపాడు గ్రామాల్లో వారు బడిబాట కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల ఇన్‌ఛార్జ్ ప్రధానోపాధ్యాయులు వి.సాయిరాం, ఆంగ్ల ఉపాధ్యాయుడు ఎం.రాంప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.


ప్రచారం చేస్తున్న ఉపాధ్యాయులు

పశువుల దాణాకు 50 శాతం రాయితీ

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : 50శాతం రాయితీతో ప్రభుత్వం పశువుల దాణా పంపిణీ చేస్తుందని టిడిపి మండల నాయకులు ముప్పిడి నాగేశ్వర రెడ్డి అన్నారు. శుక్రవారం పశుపోషణ రైతులకు దాణా పంపిణీ చేశారు.



బోధనలో సాంకేతికతను మేళవించాలి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : 21వ శతాబ్దపు విద్యార్థులను తీర్చిదిద్దడానికి బోధనలో అధునాతన పద్ధతులు తీసుకురావడంతో పాటు సాంకేతిక పరిజ్ఞానాన్ని కూడా వినియోగించాలని, అప్పుడే ఉపాధ్యాయులు విద్యార్థులకు పరిపూర్ణమైన జ్ఞానాన్ని అందించగలుగుతారని ఎస్‌కెపివివి హిందూ హైస్కూల్ కమిటీ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ వి.నారాయణరావు అన్నారు. ఎస్ఆర్ఎస్‌వి కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో విజయవాడ పరిధిలోని పాఠశాలల ఉపాధ్యాయులకు పది రోజుల పాటు నిర్వహించిన ఉపాధ్యాయ శిక్షణా కార్యక్రమం శుక్రవారం ముగిసింది. ఈ సందర్భంగా నారాయణరావు మాట్లాడుతూ నేటితర విద్యార్థులు సాంకేతికంగా ఎంతో ముందు ఉంటున్నారని, అంతే వేగంగా ఉపాధ్యాయులు కూడా తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని సూచించారు. కోడింగ్, రోబోటిక్స్ అంశాలను తరగతి గదుల బోధనలో అన్వయించడం ద్వారా విద్యార్థులకు పాఠాలను మరింత ఆసక్తిగా బోధించవచ్చన్నారు. బిఇడి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎఎస్‌కె దుర్గ మాట్లాడుతూ పాఠ్యపుస్తకాల్లోని అంశాలను ప్రయోగాత్మకంగా వివరించినప్పుడే విద్యార్థులకు ఆ అంశాల పట్ల పూర్తి అవగాహన ఏర్పడుతుందన్నారు. విజ్ఞాన శాస్త్రాలు గణితం బోధించే ఉపాధ్యాయులు తప్పనిసరిగా సాంకేతికపరంగా ఎప్పటికప్పుడు తమ పుణ్యాలను పెంచుకోవాలన్నారు. బిఇడి కళాశాల సెక్రటరీ మాజేటి సతీష్ కుమార్ మాట్లాడుతూ రోబోటిక్స్ ద్వారా బోధనలో విప్లవాత్మక మార్పులు తీసుకురావటం సాధ్యమవుతుందన్నారు. రీసోర్స్ పర్సన్ ప్రదీప్ కుమార్, కెబిఎన్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి.కృష్ణవేణి, బిఇడి కళాశాల అధ్యాపకులు పి.స్వరూప, నరేంద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు. శిక్షణ పొందిన ఉపాధ్యాయులందరికీ సర్టిఫికెట్లను అతిధులు అందజేశారు.

సాంకేతిక పరిజ్ఞానంతో నేరాల నియంత్రణ : ఎస్‌పి



సిబ్బందికి నగదు రివార్డులు అందజేస్తున్న ఎస్‌పి గంగాధరరావు

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): డ్రోన్లు, సిసిటివి కెమెరాలు మరియు ఇతర సాంకేతిక పరిజ్ఞానంతో నేర పరిశోధన మరియు నేర నియంత్రణ వేగవంతం చేయాలని జిల్లా ఎస్పీ ఆర్ గంగాధరరావు సూచించారు. శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయ సమావేశ హాలులో నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా డ్రోన్ కెమెరాల వినియోగం మరింత పెంచుతూ బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించిన, ఆకతాయిలు వేధింపులకు పాల్పడిన ,ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న వాటిని కనపడని డేగ కన్నుతో పసిగడుతూ, వారిపై కేసులు నమోదు చేయడమే కాక మీరు ఏ ప్రదేశంలో ఎలాంటి చట్ట వ్యతిరేక కార్యక్రమాలు నిర్వహించిన పోలీసు మిమ్మలను చూస్తుందనే భయాన్ని వారిలో కలిగించాలన్నారు. రహదారి ప్రమాదం జరిగిన, హత్య కేసు అయినా, దొంగతనం జరిగిన, సంఘటన ఏదైనా వెనువెంటనే ఆ ప్రదేశాన్ని పరిశీలించి నేరం లేదా ప్రమాదం సంభవించడానికి గల కారణాలను పోలీసు అధికారి అంచనా వేసి త్వరితగతిన పరిష్కారం అందించే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. మహిళల మరియు పిల్లల సంబంధిత నేరాల విషయంలో పోలీసులు వెంటనే ఎఫ్ఐఆర్ రిజిస్ట్రేషన్ చేసి త్వరితగతిన విచారణ పూర్తి చేసి వెంటనే కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేయాలని సూచించారు.మహిళల భద్రత కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన శక్తి టీం బందాల ద్వారా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న మారుమూల ప్రాంతానికి వెళ్లి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని.అలాగే ప్రతి ఒక్కరి మొబైల్ లో తప్పకుండా శక్తి ఆప్ డౌన్లోడ్ చేసేలా చూడడమే కాక దాని పనితీరును వివరించాలన్నారు. జిల్లావ్యాప్తంగా పోలీస్ స్టేషన్ పరిధిలో గత నేరచరిత్ర కలిగిన రౌడీషీటర్లు సస్పెక్ట్ షీట్లపై నిరంతర నిఘా ఉంచాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గంజాయి నిర్మూలనకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించిందని ఆ కార్యాచరణ ప్రకారం జిల్లాని గంజాయి రహిత జిల్లాగా మార్చడానికి అందరూ కషి చేయాలన్నారు.గంజాయి కేసులకు సంబంధించి ఫార్వర్డ్ లింక్ మరియు బ్యాక్ వార్డ్ లింకు కనుగొని ముద్దాయిలను అరెస్ట్ చేయాలని సూచించారు. అలాగే నిర్జన ప్రదేశాలు మరియు గంజాయి తాగడానికి ఎక్కువగా అవకాశం ఉండే ప్రాంతాలని గుర్తించి ఆ ప్రదేశాలలో డ్రోన్ బీట్ నిర్వహించాలని సూచించారు.వేసవి కాలంలో దొంగతనాలు జరిగే అవకాశాలు ఉన్నాయి కాబట్టి జరక్కుండా నైట్ బీట్ సంఖ్యను పెంచాలని అదేవిధంగా సిసిఎస్ టీమ్స్ కూడా వారు నైట్ బీట్ పెంచాలని ఆదేశించారు. రహదారి ప్రమాదాలు నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రస్తుతం సైబర్ క్రైమ్స్ ఎక్కువగా జరుగుతున్నందున జిల్లాలో దీని కొరకు ప్రత్యేక సైబర్ క్రైమ్ టీం ఏర్పాటు చేయడం జరిగిందని కాబట్టి అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి వీటిని అరికట్టలన్నారు.సైబర్ క్రైమ్ గురించి ప్రత్యేకంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ శ్రీ వి.వి నాయుడు, అడిషనల్ ఎస్పి ఏ ఆర్ బి.సత్యనారాయణ, సబ్ డివిజనల్ పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

సిబ్బందికి నగదు రివార్డులు

కృష్ణాజిల్లా పోలీస్ శాఖలో కేసుల చేధన, సాంకేతిక పరిజ్ఞాన వినియోగంలో, శాంతి భద్రతల పరిరక్షణ, సిసిటివి కెమెరాల ఏర్పాటు వంటి వివిధ విభాగాలలో అత్యుత్తమ సేవలందించిన పోలీస్ అధికారులకు మరియు సిబ్బందికి జిల్లా ఎస్పీ ఆర్.గంగాధరరావు నగదు రివార్డులు అందజేసి వారిని అభినందించారు. విధి నిర్వహణలో సమయస్ఫూర్తి, ధైర్యసాహసాలు, మరియు ప్రజలపై ఉన్న నిబద్ధతకు గుర్తింపుగా ఈ రివార్డులను అందజేయడం జరిగిందని, పోలీసు శాఖలో ఉత్తమ సేవలు అందిస్తున్న వారిని ప్రోత్సహించడం ద్వారా ఇతరులకూ స్ఫూర్తి కలుగుతుందన్నారు.



కోర్టును ప్రారంభిస్తున్న జడ్జి గోపి

ఆరో అదనపు జిల్లా కోర్టు ప్రారంభం

ప్రజాశక్తి-అవనిగడ్డ: అవనిగడ్డలో ఆరవ అదనపు జిల్లా జడ్జి కోర్టును జిల్లా సెషన్స్ జడ్జి గుత్తుల గోపి ప్రారంభించారు. శుక్రవారం జరిగిన కార్యక్రమంలో జిల్లా జడ్జి గోపి మాట్లాడుతూ కోర్టు వాయిదాల కోసం కక్షిదారులు వందల కిలోమీటర్లు వెళ్లేందుకు పడే ఇబ్బందులను పరిష్కరించేందుకు అవనిగడ్డలో ఈ కోర్టును ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ కోర్టు ఏర్పాటు వెనుక న్యాయమూర్తులతో పాటు హైకోర్టు జిల్లా కోర్టు సిబ్బంది అవనిగడ్డ బార్ అసోసియేషన్ సభ్యుల పాత్ర ఎంత ఉందన్నారు. తీర ప్రాంత ప్రజలు ఈ కోర్టును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. 6వ అదనపు జిల్లా జడ్జి పాండురంగారెడ్డి బాధ్యతలు స్వీకరించిన అనంతరం కొన్ని కేసులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి కే అరుణ, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి స్వర్ణలత, వోల్గా బార్ అసోసియేషన్ అధ్యక్షులు రాంప్రసాద్, ప్రధాన కార్యదర్శి రాయపూడి వేణుగోపాలరావు, కోశాధికారి రఘు, ఏజీపీ నరహరిశెట్టి ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



నాల్గో తరగతి ఉద్యోగుల సంఘం ఎన్నిక

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): నాల్గో తరగతి ఉద్యోగుల బందరు టౌన్ నూతన కమిటీ ఎన్నిక శుక్రవారం జిల్లా కోర్టు రోడ్డులోని ప్రభుత్వ నాల్గవ తరగతి ఉద్యోగుల అసోసియేషన్ హాల్లో జరిగింది. అధ్యక్షులుగా ఏకగ్రీవంగా లోయ ఆంజనేయులు ఎన్నికైయ్యారు. కార్యదర్శిగా కె.రాజు, కోశాధికారిగా కె. నీలకంఠన్, ఉపాధ్యక్షులుగా వి. నాంచారయ్య , బి.రమాదేవి ,సంయుక్త కార్యదర్శులుగా కె. వెంకటేశ్వరరావు, బి.యస్.యస్. తేజ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారిగా వ్యవహరించిన ప్రసాద్ తెలిపారు. ఈ నూతన కార్యవర్గం మూడు సంవత్సరాలు పాటు కొనసాగనుందన్నారు. సహాయ ఎన్నికల అధికారిగా రాము, ఎన్నికల పర్యవేక్షకులుగా యస్.వి.కృష్ణారావు వ్యవహరించారు. అనంతరం కౌన్సిల్ సమావేశం నిర్వహించి గౌరవ అధ్యక్షులుగా జీ.రమేష్, కమిటీ సభ్యులుగా డివిఎస్ఎన్ మల్లేశ్వరరావు, ఎన్.నిరీక్షణరావు, ఎన్.తిరుమల నాగరాజులను ఎన్నుకున్నారు.



అక్విడెక్ట్ పరిశీలన


ప్రజాశక్తి-అవనిగడ్డ

పులిగడ్డ క్యాంపు బెల్ అక్విడెక్ట్ పనులను వైసీపీ యువనేత బడే గౌతం శుక్రవారం పరిశీలించారు. దివిసీమ ప్రజల జీవనాడి పులిగడ్డ క్యాంపు బెల్ ఆక్విడెక్ట్‌కు గత కొన్ని రోజులుగా మరమ్మత్తు పనులు జరుగుతుండగా జరుగుతున్న పనుల పురోగతిని వాటి నాణ్యతను పరిశీలించడానికి గౌతం ఆక్విడెక్ట్ వద్దకు వెళ్లి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మాజీ నీటి సంఘం అధ్యక్షులు వర్రే బసవరావు, అద్దంకి శేషు, రాజనాల తేజ, గల్లా జితేంద్ర తదితరులు పాల్గొన్నారు.

మినుము రైతుల్ని ఆదుకోవాలి

కౌలురైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేశ్వరరావు

ప్రజాశక్తి-గుడివాడ: మినుము క్వింటా రూ.7 వేలకు ధర పడిపోవటం వల్ల రైతులు, కౌలు రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, దళారుల చేతుల్లో దోపిడీకి గురవుతున్నారని, రాష్ట్ర ప్రభుత్వం ప్రతి మండల కేంద్రంలో మినుము కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ధరల స్థిరీకరణ నిధి నుండి క్వింటాకు రూ.9 వేలు చొప్పున కొనుగోలు చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని కౌలు రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక సుందరయ్య భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆక్వా ఉత్పత్తుల ధరలు తగ్గిపోయి రైతులకు తీవ్ర నష్టం జరుగుతుందని, రాష్ట్ర ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించి ఆదుకోవాలన్నారు. ప్రతి మండలంలో శీతల గిడ్డంగులు ఏర్పాటు చేయాలని, గత కొన్ని సంవత్సరాల నుండి డ్రైనేజీలో పూడికలు తీయకపోవటం వల్ల రైతాంగం వివిధ దశల్లో పంట నష్టానికి గురవుతున్నారన్నారు. ప్రభుత్వం వెంటనే బుడమేరు, చంద్రయ్య, అయినంపూడి అండర్ డ్రైన్, గుడ్లవల్లేరు డ్రైన్‌లతో పాటు జిల్లాలోని మేజర్, మైనర్ డ్రైన్ పూడికలు తీయించాలన్నారు. గుర్రపుడెక్క, సంబంధిత పిచ్చి మొక్కలను తొలగించాలన్నారు. రాబోయే సార్వా పంటకు వరి, ఇతర పంటలకు నాణ్యమైన విత్తనాలను 75 శాతం సబ్సిడీపై రైతులకు, కౌలు రైతులకు ఇవ్వాలని, అలాగే కోడూరు మండలంలోని ఇరాలి డ్రైన్, పాలకాయితిప్ప కరకట్ట దగ్గర అవుట్‌ఫాల్ స్లోయిస్ షట్టర్ మరమ్మతులు చేసి ఆ ప్రాంతంలో ఉన్న వేలాది ఎకరాలు కాపాడాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రైతు సంఘం నాయకులు శొంటి ఉమామహేశ్వరరావు, బొమ్మన రమేష్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న గౌరిశెట్టి నాగేశ్వరరావు

రోడ్డు బాగు చేయాలి : సిపిఎం

ప్రజాశక్తి-కంకిపాడు: వణుకూరు-మద్దూరు రోడ్డును బాగు చేయాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం పెనమలూరు మండల కార్యదర్శి ఖాసిం మాట్లాడుతూ మూడు గ్రామాలు కలుపుతూ అలాగే వేలాది మంది నివాసం ఉండే జగనన్న కాలనీకి వెళ్లాల్సిన మెయిన్ రోడ్డు బాగా దెబ్బతిని చెరువును తలపిస్తుందన్నారు. సిఐటియు పెనమలూరు మండల కార్యదర్శి ఉప్పాడ త్రిమూర్తులు మాట్లాడుతూ గోసాల సెంటర్ నుండి మద్దూరు వెళ్లే వాహనాలు ఈ గుంతల రోడ్డు నుంచి వెళ్లడం వల్ల వాహనాలు పాడైపోతున్నాయని, అలాగే వర్షా వస్తే ఈ రోడ్డు చేపల చెరువులను తలపిస్తుందని, ఈ రోడ్డు మీద భారీ ఎత్తున ఇసుక లారీలు తిరగడం వల్ల రోడ్డు పూర్తిగా పాడైపోయిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోట జోజి, జోనపూడి వెంకటేశ్వరరావు, మేడిపల్లి మహేష్, అనిల్, ఆర్ వేణు, కాట్రగడ్డ నాగమణి, సిహెచ్ భవాని, మాధు నాగేశ్వరరావు, పి సత్యనారాయణ, సిహెచ్ రాంబాబు, అన్నవరపు సభాపతి, దొడ్డ ప్రకాష్ పాల్గొన్నారు.



ప్రమాదాల నివారణకు చర్యలు : డిఆర్‌ఓ



మాట్లాడుతున్న డిఆర్‌ఓ చంద్రశేఖరరావు

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

రోడ్డు ప్రమాదాలు జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారి కే చంద్రశేఖర రావు అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో శుక్రవారం జిల్లా రహదారి భద్రత కమిటీ సమావేశం జరిగింది. రోడ్డు ప్రమాదాల స్థితిగతులు, డ్రంక్ అండ్ డ్రైవ్, హిట్ అండ్ రన్ మోటార్ యాక్సిడెంట్ కేసులు, రహదారులపై బ్లాక్ స్పాట్లకు తీసుకున్న చర్యలు, రహదారి భద్రత అవగాహన కార్యక్రమాలపై జిల్లా రెవెన్యూ అధికారి (డిఆర్‌ఓ) కమిటీలోని అధికారులతో చర్చించారు.ఈ సందర్భంగా డిఆర్‌ఓ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా ట్రాఫిక్ నియమాలు పాటించే విధంగా వాహన చోదకులకు అవగాహన కల్పించాలన్నారు. ప్రతి వాహనదారుడు హెల్మెట్, సీట్ బెల్టు తప్పనిసరిగా ధరించే విధంగా పోలీసులు చూడాలని, అది పాటించని వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని సూచించారు. 2025 ఏప్రిల్ నెలలో జిల్లాలోని వివిధ ప్రాంతాలలో మొత్తం 64 రోడ్డు ప్రమాదాలు సంభవించగా, వాటిలో 33 మరణాలు, 71 మంది గాయాలపాలయ్యారని, అత్యధికంగా జాతీయ రహదారులపై 23, రాష్ట్ర రహదారులు 3, ఇతర రహదారులపై 7 మరణాలు సంభవించినట్లు అధికారులు వివరించారు.జంక్షన్లు, హైవే నుండి సర్వీస్ రోడ్లు వద్ద స్పీడ్ బ్రేకర్లు, సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. ప్రమాదంలో గాయపడిన వారికి సత్వర చికిత్స అందజేసి మరణాల సంఖ్య తగ్గేలా చర్యలు చేపట్టాలన్నారు. సమావేశంలో జిల్లా రవాణా అధికారి బి ఎస్ ఎస్ నాయక్, నగరపాలక సంస్థ మున్సిపల్ కమిషనర్ బాపిరాజు, రహదారులు భవనాల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లోకేష్, సమగ్ర శిక్ష అదనపు ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ ఆర్ కుముదిని సింగ్, వైద్య ఆరోగ్య, జాతీయ, రాష్ట్ర రహదారులు, ఏపీఎస్ఆర్టీసీ, పోలీసు తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

నగరంలో తిరంగా ర్యాలీ









విద్యార్థులు ఆత్మ విశ్వాసంతో ముందడుగు వేయాలి

ఉత్సాహంగా స్టైల్ సాంస్కృతిక పోటీలు, సర్టిఫికెట్లు అందజేత

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ :

విద్యార్థులు పట్టుదల, ఆత్మ విశ్వాసంతో ముందుకు వెళితే ఏ రంగంలో అయినా విజయం సాధిస్తారని పలువురు వక్తలు అన్నారు. జాషువా సాంస్కృతిక వేడుక ఆధ్వర్యంలో ఇది మన స్టైల్ బీ పేరుతో మాకినేని బసవ పున్నయ్య కేంద్రంలో జరుగుతున్న సాంస్కతిక పోటీల్లో భాగంగా సర్టిఫికెట్ల పంపిణీ కార్యక్రమం శుక్రవారం సాయంత్రం జరిగింది. ఈ సందర్భంగా డాన్స్ నేర్చుకున్న విద్యార్థులకు సర్టిఫికేట్ ప్రదానోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ వైద్యులు ఎ.మధుసూదన రెడ్డి మాట్లాడుతూ వేసవి సెలవులు సందర్భంగా సమయం వృథా కాకుండా విద్యార్థులకు చక్కటి శిక్షణ అందిస్తున్నారని ఈ సందర్భంగా నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. మరో వైద్యులు డాక్టర్ శ్రీదేవి మాట్లాడుతూ విద్యార్థులలో సృజనాత్మకతను పెంపొందించేందుకు మంచి కార్యక్రమాలను నిర్వహిస్తుందని అన్నారు. జాషువా సాంస్కృతిక వేదిక నిర్వాహకులు గుండు నారాయణ మాట్లాడుతూ విద్యార్థులలో సృజనాత్మకతను వెలికి తీసేందుకు పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని అన్నారు. రానున్న రోజుల్లో కూడా మంచి కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా వివిధ నృత్య ప్రదర్శనలను చేసిన విద్యార్థులను అభినందించారు.





